www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
06.02.2024
సంపుటి:2 సంచిక:112

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



# చంపయ్ సోరెన్ నెగ్గాడు

- అనుకూలంగా 47 మంది వ్యతిరేకంగా 29 మంది
- ఉత్కంఠకు తెర.. ఫలించిన క్యాంప్ రాజకీయం

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

జార్ఖండ్‌లో చంపయ్ సోరెన్ సర్కార్ విశ్వాస పరీక్ష నెగ్గింది. చంపయ్ ప్రభుత్వానికి అనుకూలంగా 47 మంది ఓటేయగా, వ్యతిరేకంగా 29 మంది ఓటేశారు. హేమంత్ సోరెన్ అరెస్టు అనంతరం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో చంపయ్ సోరెన్ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. సోమవారం జార్ఖండ్ అసెంబ్లీలో విశ్వాస పరీక్ష చేపట్టగా, చంపయ్ సోరెన్ ప్రభుత్వం అందులో నెగ్గింది. జార్ఖండ్‌లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకు ఎమ్మెల్యేలు ఉన్నారు. గత నెలలో ఒక ఎమ్మెల్యే రాజీనామా చేయడంతో అసెంబ్లీలో మెజారిటీ మార్క్ 41కి చేరింది. విశ్వాస పరీక్షలో ప్రభుత్వానికి అనుకూలంగా 47 మంది ఎమ్మెల్యేలు మద్దతు పలికారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా 29 మంది ఓట్లు వేశారు. ఈ నేపథ్యంలో చంపయ్ సోరెన్ ప్రభుత్వం విజయం సాధించింది. ఉత్కంఠకు తెరపడింది.

**రాహుల్ తో హేమంత్ సోరెన్ భార్య భేటీ**

జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. జేఎంఎం నేతృత్వంలోని చంపయ్ సోరెన్ సంకీర్ణ ప్రభుత్వం విశ్వాస పరీక్షలో విజయం సాధించిన విషయం తెలిసిందే. అనంతరం ఈ భేటీ జరిగింది. ప్రస్తుతం రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర ప్రస్తుతం జార్ఖండ్‌లో కొనసాగుతోంది. ఈ క్రమంలోనే జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్‌ను కలిశారు. హెచ్ఈసీ కాంప్లెక్స్‌లోని చారిత్రాత్మక షాహిద్ మైదాన్‌లో బహిరంగ ర్యాలీకి కొన్ని నిమిషాల ముందు రాహుల్ గాంధీ హేమంత్ సోరెన్ భార్యతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యి పుష్పగుచ్ఛం అందజేశారు. భూ కుంభకోణం కేసులో జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. హేమంత్ సోరెన్ స్థానంలో జార్ఖండ్ నూతన సీఎంగా చంపయ్ సోరెన్ కొనసాగనున్నారు



# మేడం.. తెలంగాణ నుంచి పోటీ చేయండి

## సోనియాగాంధీని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి

- మంత్రులు 'భట్టి', 'పొంగులేటి'తో కలిసి భేటీ
- సీఎం హోదాలో సోనియా గాంధీతో తొలిసారి..
- ఆరు గ్యారంటీల హామీల గురించి చర్చ
- రెండు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపిన సీఎం
- ఎంపీ సీట్ల గెలుపు, బీసీల కులగణనపై సోనియమ్మకు వివరణ

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సీపీపీ చైర్‌పర్సన్‌సోనియా గాంధీని ఆమె అధికారిక నివాసం 10 జన్‌పథ్‌లో కలిశారు. రాష్ట్రం నుంచి పోటీ చేయాలని సోనియా గాంధీని స్వయంగా కోరడానికి ఆయన ఢిల్లీ వెళ్లారు. హైదరాబాద్ నుంచి సోమవారం ఉదయం జార్ఖండ్‌లోని రాంచీకి బయలుదేరి వెళ్లిన రేవంత్ రెడ్డి.. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొన్నారు. అక్కడి నుంచి సాయంత్రం ఢిల్లీ చేరుకుని సోనియాగాంధీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. రేవంత్, భట్టి.. సోనియాను కలవడం ఇదే తొలిసారి.. ఇక, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, అమలు చేస్తోన్న పథకాల గురించి ఆమెకు వివరించారు.. అంతేకాదు.. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీకి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ నుంచి పోటీ చేయాలని కోరుతూ ఇప్పటికే పీసీసీ తీర్మానించిన విషయాన్ని సోనియా గాంధీ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. తెలంగాణ ఇచ్చిన తల్లిగా రాష్ట్ర ప్రజలు గుర్తిస్తున్నందున రాష్ట్రం నుంచి పోటీ చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ఇక, దీనిపై స్పందించిన సోనియా గాంధీ సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటానని తెలిపారు**

**విశాల భారతి, న్యూఢిల్లీ:**

**పథకాల అమలు గురించి ..**

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలను సోనియాగాంధీకి సీఎం రేవంత్ వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచడాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో 14 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు. ఇక, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందజేత, 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచిత సరఫరా అమలుకు నిర్ణయం తీసుకున్నామని సోనియాకి తెలియజేశారు.

**బీసీ కులగణనకు సన్నాహాలు..**

మరోవైపు, బీసీ కుల గణన చేపట్టాలని నిర్ణయించామని, ఇందుకు సంబంధించి సన్నాహాలు

..మిగతా 2 లో



# గులాబీ బాస్ గ్రాండ్ ఎంట్రీ

- త్వరలో భారీ బహిరంగ సభ.. టార్గెట్ కేఆర్ఎంబీ
- శ్రేణుల్లో ఉత్సాహం నింపే ప్రయత్నం
- ఇంతకాలం నెట్టుకొచ్చిన కేటీఆర్, హరీశ్
- ఎమ్మెల్యేల్లో భరోసా నింపేందుకు యత్నం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

త్వరలోనే భారీ బహిరంగసభకు ప్లాన్ చేస్తోంది గులాబీ పార్టీ. ఈ బహిరంగ సభకు గులాబీ బాస్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్నారు. ఫిబ్రవరి మూడో వారంలో నిర్వహించనున్న ఈ భారీ బహిరంగ సభ ద్వారా కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు శ్రీశైలం, సాగర్ ఔట్‌లెట్ల అప్పగింత అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ ఫస్ట్ టైమ్ ఈ బహిరంగ సభలో పాల్గొననున్నారు.

ఆదివారం సాయంత్రం మాజీ మంత్రులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగించడంపై సుదీర్ఘంగా చర్చించారు. శ్రీశైలం, సాగర్ ఔట్‌లెట్లను అప్పగిస్తే తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందని.. సాగు, తాగు నీటి ఇబ్బందులు ఎదురవుతాయని స్పష్టంచేశారు. జలవిద్యుత్ ఉత్పత్తికి తీవ్ర ఇక్కట్లు వస్తాయని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. తెలంగాణకు నష్టం జరిగితే ఊరుకోబోమన్న కేసీఆర్.. ఈ విషయంలో పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్దామని నేతలకు సూచించారు. తాను పూర్తిగా కోలుకున్నానని.. ప్రజల్లోకి వస్తానని ఆయన చెప్పారు.

కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పుపట్టింది బీఆర్ఎస్. ప్రభుత్వ అనాలోచిత వైఖరి.. కృష్ణా బేసిన్‌లోని దక్షిణ తెలంగాణ రైతులకు గొడ్డలి పెట్టులా మారిందని బీఆర్ఎస్ ఆక్షేపించింది. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు నల్గొండలో కృష్ణా జలాల పరిరక్షణ సభ నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు.

## విద్యార్థినుల ఆత్మహత్య కేసులో.. ఆరుగురు నిందితుల అరెస్ట్

..మిగతా 2 లో



# అన్నా.. ఎప్పుడైనా మేడారం జాతరకు వచ్చారా?

- మంత్రులు పొన్నం, సీతక్క సంభాషణ
- జాతర ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు
- ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జాతర
- ఈ నెల 18 నుంచి 25 వరకు ప్రత్యేక బస్సులు
- మేడారం జాతరకు 6 వేల స్పెషల్ బస్సులు
- పక్కాగా సమాయత్తమవుతున్న టీఎస్ఆర్టీసీ

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

మేడారం జాతరకు సంబంధించి తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. జాతరలో రవాణా సదుపాయాల సమీక్ష కోసం ఒకే వాహనంలో హైదరాబాద్ నుంచి మేడారం వెళ్తూ.. వారిద్దరూ మాట్లాడిన వీడియో తాజాగా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. 'అన్నా.. ఎప్పుడైనా మేడారం జాతరకు వచ్చారా?' అని సీతక్క అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ప్రభాకర్ తన అనుభవాలు, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

**జాతరకు స్పెషల్ బస్సులు**

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం పకడ్బందీ ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) చేస్తోంది. భక్తులను తరలించేందుకు 6 వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. మేడారం జాతర ఈ నెల 21 నుంచి 24 వరకు జరుగుతుండగా.. భక్తుల రద్దీ దృష్ట్యా ఈ నెల 18 నుంచి 25వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులను నడపుతున్నట్లు తెలిపింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్కసారలమ్మ జాతర సందర్భంగా టీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి సోమవారం పొన్నం ప్రభాకర్ , సీతక్క పరిశీలించారు. తాడ్వాయిలోని టికెట్ ఇష్యుయింగ్ కౌంటర్లు, కామారంలో మూడు బస్సుల పార్కింగ్ పాయింట్లు, మేడారంలో 55 ఎకరాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్, బేస్ క్యాంప్, 48 క్యూ రెయిలింగ్స్‌ను వారు పరిశీలించారు. అనంతరం మేడారంలోని హరిత హోటల్ లో టీఎస్ఆర్టీసీ అధికారులతో సమీక్షా

..మిగతా 2 లో



..మిగతా 2 లో

# కేఆర్ఎంబీపై చర్చకు బీఆర్ఎస్ సిద్ధమా?

- గత ప్రభుత్వ దోపిడీపై అసెంబ్లీలో చర్చిద్దాం
- రూ.వేల కోట్లు దోచుకునేందుకే కాళేశ్వరం కట్టిన్రు..
- పనికిరాని వాడిని జిల్లా మంత్రి చేస్తే ఏం చేసిండు..
- దశాబ్దాలైన నల్గొండ ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలే..?
- ఏఎమ్మార్ ప్రాజెక్టు నిర్మిస్తే నల్గొండకు ఈ దుస్థితి వచ్చేదా?
- ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్
- మాజీ సీఎస్ సోమేశ్ చరిత్రబయటకు తీస్తామని వెల్లడి

# బీజేపీ ఫ్లోర్ లీడర్ ఎవరు?

## పోటీపడుతున్న నలుగురు లీడర్లు.. కొనసాగుతున్న గందరగోళం



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీజేపీ ఫ్లోర్ లీడర్ ఎవరు? అన్న ప్రశ్న ప్రస్తుతం రాష్ట్రంలోని బీజేపీ వర్గాల్లో వ్యక్తమవుతున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీలోని టాప్ లీడర్లలో కేవలం రాజాసింగ్ మాత్రమే విజయం సాధించారు. ఈటల, రఘునందన్ రావు వంటి లీడర్లు విజయం సాధించలేదు. అనూహ్యంగా గ్రామీణ నియోజకవర్గాలకు సంబంధించిన కొంతమంతి ఎమ్మెల్యేలు గెలుపొందారు. దీంతో బీజేపీ ఫ్లోర్ లీడర్ పదవి ఎవరికి రాబోతున్నదన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ప్రస్తుతం గెలుపొందిన ఎమ్మెల్యేల్లో రాజాసింగ్ సీనియర్ లీడర్.. దీంతో తనకే ఈ పదవి వస్తుందని ఆయన ఆశిస్తున్నారు. అయితే గత దఫా రాజాసింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం.. చాలా రోజుల పాటూ పార్టీ ఆయనను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీంతో రాజాసింగ్ ను ఫ్లోర్ లీడర్ చేసేందుకు బీజేపీ పెద్దలు సాహసం చేయడం లేదు. మరోవైపు ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ పదవిని ఆశిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేల్లో ఆయన కూడా సీనియర్ లీడర్ అయితే మహేశ్వర్ రెడ్డి మొదటి నుంచి బీజేపీలో లేరు. ఆయన గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసి..గత ఎన్నికల ముందు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. మరి ఏలేటిని హైకమాండ్ ఓకే చేస్తుందా? అన్నది డౌటే. ఇక కాటిపల్లి వెంకరమణారెడ్డి సైతం ఫ్లోర్ లీడర్ రేసులో ఎంతో ముందున్నారు. ఏకంగా కేసీఆర్, రేవంత్ రెడ్డినే ఓడించడంతో ఆయన పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమోగిపోయింది. దేశవ్యాప్తంగానే కూడా వినిపించింది. ఇక బీసీ కోటాలో ఈ పోస్టు కోసం పాయల శంకర్ పోటీ పడుతున్నారు. మరి బీజేపీ అధిష్ఠానం మదిలో ఏముంది? ఫ్లోర్ లీడర్ పదవి ఎవరికి ఇస్తారు? అన్నది వేచి చూడాలి.

# మేడం.. తెలంగాణ నుంచి పోటీ చేయండి

మొదటిపేజీ తరువాయి

చేస్తున్నామని సోనియా గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు సాధించేందుకు వీలుగా ప్రయత్నిస్తున్నామని, ఇందుకు సంబంధించి ఇప్పటికే అన్ని రకాలుగా సన్నాహాలు పూర్తి చేసినట్లు సోనియాకి వివరించారు. ఈ క్రమంలోనే ప్రతి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించామని, వాటిపై పూర్తిస్థాయిలో కసరత్తు చేసి బలమైన అభ్యర్థులను ఎంపిక చేస్తామని పార్టీ అధినేత్రికి సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.

**ఖమ్మం నుంచి బరిలోకి..?**

ఖమ్మం నుంచి సోనియాగాంధీ పోటీ చేయాలని ఇప్పిటికే నిర్ణయించారు. ఒక వేళ సోనియాగాంధీ పోటీచేయని పక్షంలో ఎంపీ టికెట్ తనకే ఇవ్వాలని భట్టి విక్రమార్క సతీమణి నందిని ఇప్పటికే డిమాండ్ చేశారు. ఈ క్రమంలో తెలంగాణ నుంచి పోటీ చేసేందుకు సోనియాగాంధీ సుముఖంగా ఉన్నారో లేదో స్వయంగా అడిగి తెలుసుకుంటే స్పష్టత వస్తుందని సీఎం, డిప్యూటీ భావిస్తున్నారు. సోనియాగాంధీ అభిప్రాయం బయటపడిన తర్వాతనే తన ప్రయత్నాలను ముమ్మరం చేయాలని భట్టి విక్రమార్క భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వారు ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీతో సమావేశమైనట్లు గాంధీభవన్ వర్గాల సమాచారం. గాంధీభవన్‌లో మంగళవారం సాయంత్రం ఎంపీ టికెట్ల ఆశావాహులపై పీసీసీ సమావేశం కానున్న నేపథ్యంలో సోనియాగాంధీతో సీఎం, డిప్యూటీ సీఎం సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎంపీ టిక్కెట్ల అశావహులు, మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులు, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీల ఎన్నిక, గవర్నర్ కోటా ఎమ్మెల్సీలతో పాటు ఈ నెల 8 నుంచి ప్రారంభం కానున్న శాసనసభ బడ్జెట్ సమావేశాలు తదితర అంశాలు ఈ సందర్భంగా సోనియాగాంధీకి సీఎం రేవంత్‌రెడ్డి వివరించే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాల సమాచారం.



## వెనుకబడిన ప్రాంతాల గ్రాంటు విడుదలకు సహకరించండి

**– నీతీ ఆయోగ్ వైస్‌చైర్మన్ సుమన్ భేరీకి సీఎం రేవంత్‌రెడ్డి వినతి**

కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణకు రావల్సిన గ్రాంటు రూ.1800 కోట్లు వెంటనే విడుదలయ్యేలా సహకరించాలని నీతీ ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ భేరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో నీతీఆయోగ్ వైస్ ఛైర్మన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. హైదరాబాద్‌లో మూసీ నది రివర్ ఫ్రంట్ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇప్పించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇందుకు అవసరమైన ప్రపంచబ్యాంకు ఎయిడ్ విడుదలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తాగు నీటి సరఫరాకు అవసరమైన నిధులతో పాటు రాష్ట్రంలో తమ ప్రభుత్వం వైద్య,ఆరోగ్య, విద్యా రంగాల్లో తీసుకురానున్న సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని నీతీఆయోగ్ వైస్ ఛైర్మన్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.



# కేఆర్ఎంబీపై చర్చకు బీఆర్ఎస్ సిద్ధమా?

- గత ప్రభుత్వ దోపిడీపై అసెంబ్లీలో చర్చిద్దాం
- రూ.వేల కోట్లు దోచుకునేందుకే కాళేశ్వరం కట్టిన్రు..
- పనికిరాని వాడిని జిల్లా మంత్రి చేస్తే ఏం చేసిండు..
- దశాబ్ధాలైన నల్గొండ ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలే..?
- ఏఎమ్మార్ ప్రాజెక్టు నిర్మిస్తే నల్గొండకు ఈ దుస్థితి వచ్చేదా?
- ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్
- మాజీ సీఎస్ సోమేశ్ చరిత్రబయటకు తీస్తామని వెల్లడి

విశాల భారతి, స్టేట్ బ్యూరో:

'కేఆర్ఎంబీపై చర్చకు బీఆర్ఎస్ సిద్ధమా..? అసెంబ్లీలో అన్ని చర్చిద్దాం' అని ఆర్అండ్‌బీ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్గొండతో పాటు 3 జిల్లాలను బీఆర్ఎస్ ప్రభుత్వం సర్వ నాశనం చేసిందని సూర్యాపేటలో తాగునీరు లేక మూసీ నీళ్లు తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ. వేల కోట్లు దోచుకునేందుకే కాళేశ్వరం కట్టారన్న మంత్రి కీలక శాఖలన్నీ తనవద్ద పెట్టుకుని కేసీఆర్ దోపిడీ చేశారన్నారు. కేసీఆర్ చేసిన మోసాన్ని తలుచుకుంటే రక్తం మరిగిపోతుందన్నారు. నల్లగొండ జిల్లాలో హంతకుడైన పనికి రానివాడికి మంత్రి పదవి ఇచ్చారని జగదీశ్‌రెడ్డిపై విమర్శలు చేశారు. సోమవారం కోమటిరెడ్డి నల్లగొండలో మీడియాతో మాట్లాడుతూ.. రూ.4 వేల కోట్లు పెట్టి ఏఎమ్ఆర్పీ ప్రాజెక్ట్ కట్టి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాళేశ్వరం కంటే ముందే ప్రారంభించిన డిండి ప్రాజెక్ట్ ఎందుకు పూర్తి కాలేదని.. కుర్చీ వేసుకుని కూర్చొని ప్రాజెక్టులు కడతామని చెప్పి.. పదేండ్లు పట్టించుకున్న పాపాన పోలేదని ధ్వజమెత్తారు. ఉత్తర తెలంగాణలో మాత్రం అవసరం లేకపోయిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టారని కీలక వ్యాఖ్యలు చేశారు. నల్లగొండ జిల్లాలో 90 శాతం పూర్తయిన బ్రహ్మణ వెల్లంల ప్రాజెక్ట్‌ను పూర్తి చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ వాళ్లు చేసిన పాపాలకే ఎన్నికల్లో వాళ్లను ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించారన్నారు. ఇప్పుడు మళ్లీ వచ్చి నల్గొండలో పబ్లిక్ మీటింగ్ పెడతామంటున్నారని.. ఇక్కడికి వస్తే ప్రజలు తరిమికొడతారని హెచ్చరించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన తీర్పుకు బుద్ధి రాలేదా? అని ప్రశ్నించారు.

కేసీఆర్.. ఏపీ సీఎం జగన్ తో కుమ్మక్కు అయ్యారని ఆయన విమర్శలు గుప్పించారు. కేటాయింపులు లేకుండా మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలో ప్రాజెక్టలను డిజైన్ చేశారని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ చెప్పిన వారికి కాంట్రాక్ట్ లు ఇచ్చారు కేసీఆర్ అని ఆయన అన్నారు. నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్‌జిల్లా ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలన్నారు. కేసుల నుంచి తప్పించుకువడానికే బీజేపీతో బీఆర్ఎస్, కేసీఆర్ కుమ్మక్కు అయ్యారని ఆయన విమర్శించారు. దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డి సవాల్ ను బీఆర్ఎస్, కేసీఆర్ స్వీకరించాలని కోరారు. 'మేడిగడ్డ నిర్మించిన హరీశ్‌రావు జైలుకు కూడా వెళ్లే అవకాశం ఉందని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ, భువనగిరి స్థానాల్లో డిపాజిట్ కూడా రాదని, మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్ట్ లలో జరిగిన అవినీతిలో కేసులు నమోదు అవుతాయన్నారు. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ చరిత్ర కొన్ని రోజుల్లో బయటకు తీస్తామని ఆయన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు.





# విద్యార్థినుల ఆత్మహత్య కేసులో.. ఆరుగురు నిందితుల అరెస్ట్

- స్టూడెంట్ల మృతిపై పలు అనుమానాలు?
- విద్యార్థుల మృతదేహాలపై పలు చోట్ల గాయాలు
- సూసైడ్‌లెటర్ ఫోరెన్సిక్‌ల్యాబ్‌కు పంపిన ఆఫీసర్లు
- నేరం రుజువైతే కఠిన చర్యలు : డీఈవో

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

భువనగిరి ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో శనివారం రాత్రి 10వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు హాస్టల్ గదిలో మృతి చెందిన ఘటనలో ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాలికల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు భువనగిరి పోలీసులు హాస్టల్ వార్డెన్ శైలజ, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ప్రతిభ, ఆటోడ్రైవర్ ఆంజనేయులు, వంటవాళ్లు సుజాత, సులోచన, హాస్టల్ ట్యూషన్ టీచర్ భువనేశ్వరిపై కేసు నమోదు చేశారు. హాస్టల్ వార్డెన్, ఇతర సిబ్బంది కౌన్సెలింగ్ చేయడంతో తమ కుమార్తెలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని బాలికల తల్లిదండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నారని భువనగిరిసబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు కాపీలో పేర్లు ఉన్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.

ఆ గదిలో దొరికిన సూసైడ్ లెటర్‌ను పోలీసులు హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి బాలికల చేతిరాతతో సరిచూసుకున్నారు. మరణాలు ఆత్మహత్యలు కాదనే వార్తలు వచ్చినప్పటికీ, కొన్ని వర్గాలు హత్య అనుమానాలను కూడా లేవనెత్తుతున్నాయి, పోలీసులు ఇంకా అలాంటి కోణాన్ని ధృవీకరించలేదు. జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) పి.నారాయణరెడ్డి మాట్లాడుతూ ఘటనపై విచారణకు ఆదేశించామని, హాస్టల్‌లోని ఉద్యోగులపై నేరం రుజువైతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోమవారం జిల్లా పరిషత్ చైర్మన్ ఏ సందీప్‌రెడ్డి హాస్టల్‌ను సందర్శించి ఖైదీలతో ముచ్చటించారు. మరోవైపు ఇద్దరు విద్యార్థుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.

# అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం



- రాజకీయాల్లో గెలుపోటములు సహజం
- ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష హోదా వరం
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

విశాలభారతి,హైదరాబాద్:

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష హోదా వరమని ప్రతిపక్షంలో ఉంటే ప్రతి ఒక్కరి సమస్య తెలుసుకుని ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజా సమస్యలపై గళమెత్తే వీలుంటుందని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో జరిగిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో వినోద్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యం కానీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని.. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ అసత్యాలు ప్రచారం చేసిందని.. ప్రజలను మభ్యపెట్టి మసిపూసి మారెడుకాయ చేసి ఆగం చేసిందన్నారు. 14 ఏళ్ళు సుదీర్ఘ పోరాటం చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు.

గత 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చెందిన కూడా కరీంనగర్‌లో ఉంటూ నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉన్నానని వినోద్ కుమార్ గుర్తు చేశారు. బండి సంజయ్ ఎంపీగా గెలిచిన తర్వాత హైదరాబాద్‌కే పరిమితమయ్యాడని.. ఐదేళ్లలో బండి సంజయ్ కొత్తగా ఐదు నిధులు కూడా తేలేదని.. ఈ ఐదేళ్లలో ఎన్ని ఊర్లు తిరిగాడో బండి సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటమి భయంతోనే బండి సంజయ్ లోకల్.. నాన్ లోకల్ ఫీలింగ్ తెస్తున్నాడని... తాను కూడా కరీంనగర్ గడ్డపైనే పుట్టిన వాడనని పేర్కొన్నారు. రాజకీయాల్లో లోకల్.. నాల్ లోకల్ అనేది ఉండదని ఎక్కడి నుంచైనా పోటీ చేయొచ్చన్నారు. మరి ప్రధాని నరేంద్రమోదీది గుజరాత్ రాష్ట్రం అయితే ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి ఎందుకు పోటీ చేశారని.. బీజేపీలో సుమారు 50 మంది వేర్వేరు ప్రాంతాల్లో పోటీ చేసిన వారే ఉన్నారని తెలిపారు. రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉండాలి కానీ శత్రువులుగా ఉండొద్దనారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని, బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.



# సమాచార పౌర సంబంధాల శాఖ.. స్పెషల్ కమిషనర్‌గా హనుమంతరావు

**– బాధ్యతలు స్వీకరించిన కొత్త బాస్**

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

సమాచార పౌరసంబంధాల శాఖ నూతన ప్రత్యేక కమిషనర్‌గా ఎం. హనుమంత రావు సోమవారం మాసబ్‌ట్యాంక్ సమాచార భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఆ పదవిలో ఉన్న అశోక్ రెడ్డి హార్టికల్చర్ డైరెక్టర్ గా బదిలీ పై వెళ్లడంతో ఆయన స్థానంలో కమిషనర్‌గా ఎం. హనుమంత రావు నియామకమయ్యారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొత్త కమిషనర్ ఆ శాఖ అధికారులతో సమావేశమై శాఖాపరమైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని, ముఖ్యంగా అట్టడుగు స్థాయిలో ప్రచారం చేయడంలో సమాచార శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, అధికారులు అందుకు అణుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. సచివాలయంలో ఐఅండ్‌పీఆర్ స్పెషల్ సెక్రటరీగా కూడా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎఫ్‌డీసీ కిశోర్‌బాబు, అడిషనల్ డైరెక్టర్ నాగయ్య కాంబ్లే, జాయింట్ డైరెక్టర్లు వెంకట రమణ, జగన్, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, సీఐఈ రాధాకృష్ణ, డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# అన్నా.. ఎప్పుడైనా మేడారం జాతరకు వచ్చారా?

మొదటిపేజీ తరువాయి

సమావేశం నిర్వహించారు. అంతకు ముందు సమ్మక్క, సారక్కలకు దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేశారు. వారంతా నిలువెత్తు బంగారాన్ని సమ్పరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్ , సీతక్క మాట్లాడుతూ.. మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జాతరకు మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉన్నందున ఆ మేరకు చర్యలు తీసుకోవాలని వారు నిర్దేశించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు 14.50 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చుతున్న టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ నెల 16న మేడారం లో టీఎస్ఆర్టీసీ బేస్ క్యాప్ ను ప్రారంభిస్తామని తెలిపారు. మేడారం జాతరలో దాదాపు 14 వేల మంది ఆర్టీసీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని, వారికి వసతి, భోజనం విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. మేడారం జాతరను టీఎస్ఆర్టీసీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ జాతరకు 30 లక్షల మంది భక్తులు వస్తారని టీఎస్ఆర్టీసీ అంచనా వేస్తోందని, రద్దీకి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేసినట్లు పేర్కొన్నారు. సాధారణంగా ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల నుంచి మేడారానికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల్లో 51 ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లను గుర్తించామని చెప్పారు. ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లలో ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శభరిష్, అదనపు కలెక్టర్ శ్రీజ, టిఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ రవిందర్, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, రఘునాథ రావు, సీటీఎం జీవన ప్రసాద్, సీపీఎం ఉషా దేవి, వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, రంగారెడ్డి ఆర్ఎంలు, పాల్గొన్నారు.



# నెహ్రూ, ఇందిరాపై మోదీ ఘాటు విమర్శలు

కొత్త పార్లమెంట్‌లో కొత్త సంప్రదాయం అందరినీ ఆకట్టుకుంటుందని లోక్‌సభలో ప్రధాని మోదీ అన్నారు. ప్రజాస్వామ్యం గౌరవం అనేక రెట్లు పెరిగిందన్నారు. పార్లమెంటరీ ప్రక్రియకు సెంగోల్ నాయకత్వం వహిస్తున్నారన్నారు. లోక్‌సభలో కాంగ్రెస్‌పైనా, దాని ప్రత్యర్థులపైనా ప్రధాని మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మా మూడో టర్మ్‌లో భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, ఇది మోదీ హామీ అని అన్నారు. లోకసభలో కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేశారు ప్రధాని మోదీ. నెహ్రూ భారతీయులను సోమరులని పిలిచేవారని..ఇందిరాగాంధీ ఆలోచన కూడా చాలా భిన్నంగా ఉండేవన్నారు. దేశ సామర్థ్యాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ నమ్మలేదన్నమోదీ గాంధీ కుటుంబాన్ని రాజకుటుంబంగా అభివర్ణించారు. రాష్ట్రపతి ప్రసంగంపై 'ధన్యవాద తీర్మానం'సందర్భంగా ప్రధాని మోదీ దాదాపు 2 గంటలపాటు సాగిన ప్రసంగంలో, భారతీయులు కష్టాల నుండి పారిపోతారనే వ్యాఖ్యపై మాజీ ప్రధాని ఇందిరా గాంధీపై కూడా ఘాటు విమర్శలు చేశారు.

**నెహ్రూ, ఇందిరా గాంధీపై మోదీ దాడి:**

మాజీ ప్రధాని నెహ్రూ,ఇందిరాగాంధీపై మోదీ ఘాటు విమర్శలు చేశారు. ప్రధాని నెహ్రూ ఎర్రకోట నుండి ఏం చెప్పారో నేను చదువుతాను అంటూ ప్రారంభించారు. 'భారతీయులకు సాధారణంగా చాలా కష్టపడి పనిచేసే అలవాటు లేదు, యూరప్ లేదా జపాన్ లేదా చైనా లేదా రష్యా లేదా అమెరికా ప్రజలలాగా మనం పని చేయము అంటూ ఎగతాళి చేశారంటూ ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇందిరా గాంధీ ఆలోచన కూడా నెహ్రూ ఆలోచనకు భిన్నంగా లేవన్నారు ప్రధాని మోదీ. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎర్రకోట ప్రాకారాల నుండి మాజీ ప్రధాని చెప్పిన కోట్‌ను ప్రస్తావించారు."దురదృష్టవశాత్తూ, మన అలవాటు ఏమిటంటే, కొన్ని శుభ కార్యాలు పూర్తి చేయబోతున్నప్పుడు, మనం ఆత్మసంతృప్తి చెందుతాము. ఏదైనా కష్టం వచ్చినప్పుడు మనం నిరాశ చెందుతాము. కొన్నిసార్లు దేశం మొత్తం విఫలమైనట్లు అనిపిస్తుంది. మనం ఓటమి భావనను స్వీకరించినట్లు అనిపిస్తుంది. అని ఇందిరా గాంధీని ఉటంకిస్తూ ప్రధాని మోదీ అన్నారు. దేశ సామర్థ్యాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ నమ్మలేదన్న మోదీ.. గాంధీ కుటుంబాన్ని రాజకుటుంబంగా అభివర్ణించారు.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
AP NEWS
ఆంధ్రప్రదేశ్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం,
06.02.2024
హైదరాబాద్



# మెగా డీఎస్సీ పేరుతో మోసం

- సీఎం జగన్ పై నాగబాబు విమర్శలు
- డీఎస్సీ అభ్యర్థులతో నాగబాబు సమావేశం
- ఎన్నికల సమయంలో నిరుద్యోగులను మరోసారి మోసం

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి**: ఏపీ క్యాబినెట్ ఇటీవల 6,100 టీచర్ పోస్టులతో డీఎస్సీకి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. దీనిపై జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు స్పందించారు. ఇవాళ మంగళగిరి జనసేన కార్యాలయంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన డీఎస్సీ అభ్యర్థులతో నాగబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెగా డీఎస్సీ పేరిట వైసీపీ దగా చేస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 25 నుంచి 30 వేల వరకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే, కేవలం 6,100 పోస్టులకు నోటిఫికేషన్ ఏంటని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మరోసారి నిరుద్యోగులను మోసం చేయడానికే ఈ నోటిఫికేషన్ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులపై జగన్ సర్కారుకు నిజమైన ప్రేమ ఉంటే 30 వేల ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని నాగబాబు డిమాండ్ చేశారు. 23 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ అంటూ పాదయాత్రలో ఇచ్చిన హామీ ఏమైంది జగన్ గారూ అంటూ నిలదీశారు.

# ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు

- ప్రసంగించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- ఇప్పటి వరకు 4 బడ్జెట్ లు ప్రవేశపెట్టిన ప్రభుత్వం
- సంక్షేమ పథకాలపై మాట్లాడిన గవర్నర్



**ఆంధ్రప్రదేశ్,విశాలభారతి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. అసెంబ్లీలో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి గవర్నర్ ప్రసంగించారు. విజయవాడలో బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించామని.. సాంఘిక న్యాయం, సమానత్వం కోసం మా ప్రభుత్వం పనిచేస్తోందని గవర్నర్ తెలిపారు. ప్రభుత్వం ఇప్పటివరకు 4 బడ్జెట్లు ప్రవేశపెట్టిందని.. ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. రైతుల, యువత, నేత కార్మికులు, వృద్ధులు, మహిళలు ఆర్థికంగా లబ్ధిపొందారని గవర్నర్ ప్రసంగించారు. అధికారంలోకి రాగానే విద్యపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ఏపీలో మానవాభివృద్ధి సూచిక ప్రమాణాలను పెంచేందుకు నవరత్నాలు ప్రారంభించామన్నారు. పేద పిల్లలకు గ్లోబల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నామని అసెంబ్లీలో గవర్నర్ తెలిపారు. స్కూళ్లలో మౌళిక సదుపాయాలు కల్పించామని.. నాడునేడు పథకంలో భాగంగా స్కూల్ మెయింటనెన్స్ ఫండ్ అందిస్తున్నామన్నారు. జగనన్న గోరుముద్ధ పథకం ద్వారా 16 రకాల వంటకాలను మధ్యాహ్న భోజనంలో పిల్లలకు అందిస్తున్నామన్నారు. జగనన్న విద్యాకానుక కింద పిల్లలకు యూనిఫాం, బుక్స్ అందిస్తున్నామన్నారు. గోరుముద్ద పథకం కింద రూ.4,416 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. విద్యాకానుక కింద రూ.3367 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. 294 ప్రభుత్వ బడులను అప్‌గ్రేడ్ చేశామన్నారు. 8,9 తరగతుల విద్యార్థులకు 9.5 లక్షల ట్యాబ్‌లు అందించామన్నారు. .. జగనన్న వసతి దీవెన కింద ప్రతి విద్యార్థికి 20 వేలు అందిస్తున్నామన్నారు. విదేశాల్లో చదువుకునే విద్యార్థుల కోసం విదేశీ విద్యాదీవెన పథకం అమలు చేస్తున్నామని గవర్నర్ చెప్పారు.ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తీసుకొచ్చామన్నారు. రూ.1,208 కోట్లతో 104, 108 వాహనాలు 1704 అందుబాటులోకి తెచ్చామన్నారు. రాష్ట్రంలోని 1.48 కోట్ల కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నామన్నారు. 2019 నుంచి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద 36 లక్షల మందికి లబ్ధి చేకూరిందని గవర్నర్ తెలిపారు. ఇచ్చిన హామీలను మా ప్రభుత్వం అమలు చేసిందన్నారు. రైతులే రాష్ట్రానికి వెన్నెముక.. రైతులకు అన్ని రకాలుగా ప్రభుత్వం సహకారం అందిస్తోంది.. వైఎస్సార్ రైతుభరోసా కింద రూ.13,500 అందిస్తున్నామన్నారు.



# అసంతృప్తి నేతలతో సీఎం జగన్ మంతనాలు

- కొత్త ఇంఛార్జ్ లతో వైసీపీలో జోష్
- సంతృప్తి వ్యక్తం చేస్తున్న నేతలు
- 64 అసెంబ్లీ స్థానాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌లు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** సామాజిక సమీకరణాలు.. స్థానిక పరిస్థితులు.. ఫైనల్‌గా గెలుపు అవకాశాలు. ఇలా పలు అంశాల ఆధారంగా సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీల స్థానాల్లో మార్పులు చేపట్టారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఇప్పటివరకూ 6 విడతల్లో మొత్తం 64 అసెంబ్లీ స్థానాలకు ఇన్‌ఛార్జ్‌లను నియమించారు. అలాగే లోక్ సభకు సంబంధించి 16 మందిని ఇన్‌ఛార్జ్‌లుగా ప్రకటించారు. మరిన్ని మార్పులు కూడా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఈ క్రమంలో అసంతృప్తి స్వరం వినిపించిన పలువురు నేతలు క్రమంగా చల్లబడుతున్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని.. అధిష్ఠానం ఎంపిక చేసిన అభ్యర్థి విజయానికి పనిచేస్తామని ప్రకటిస్తున్నారు.ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో సిట్టింగ్ ఎమ్మెల్యే సుధాకర్‌బాబు స్థానంలో.. మంత్రి మేరుగు నాగార్జునకు కేటాయించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలో అలక వహించిన సుధాకర్‌బాబు గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారన్న ప్రచారం జరిగింది. అయితే ఆ ప్రచారాన్ని కొట్టిపారేశారు సుధాకర్ బాబు. టికెట్ విషయంలో అధిష్ఠానం మాటే వేదమని.. జగన్‌ను మళ్లీ సీఎం చేసేందుకు శతవిధాలా కృషి చేస్తానని ప్రకటించారు.అటు పి.గన్నవరం ఎమ్మెల్యే చిట్టిబాబు కూడా చల్లబడ్డారు. మార్పుల్లో భాగంగా పి.గన్నవరం స్థానాన్ని విప్పర్తి వేణుగోపాల్‌కు ఇచ్చింది అధిష్ఠానం. దీంతో అప్పటినుంచి అసంతృప్తిగా ఉన్నారు చిట్టిబాబు. ఈ క్రమంలో భవిష్యత్‌లో తగిన ప్రాధాన్యత ఇస్తానని చిట్టిబాబుకు భరోసా ఇచ్చారు.. సీఎం జగన్. దీంతో సంతృప్తి వ్యక్తం చేసిన చిట్టిబాబు.. వైసీపీ విజయం కోసం చివరి వరకూ జెండా మోస్తానని ప్రకటించారు. పి. గన్నవరంలో వైసీపీ విజయానికి కృషిచేస్తానని స్పష్టం చేశారు. ఇప్పటివరకూ కాస్త అసంతృప్తి అనిపించిన ఈ రెండు నియోజకవర్గాల్లో నేతలతో మాట్లాడి ఒప్పించారు జగన్. అసమ్మతి ఉందని ప్రచారం జరిగిన రెండు నియోజకవర్గాల్లో నేతలను దారికితెచ్చి గతంకంటే బలోపేతం చేశారు.

# మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం..

- 3 గ్యాస్ సిలిండర్లు ఫ్రీ
- పలు ఎన్నికల హామీలు ప్రకటించిన చంద్రబాబు
- ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1,500 ఇస్తామన్న చంద్రబాబు
- రైతులకు ఏడాదికి రూ. 20 వేలు.. పేదలకు 2 సెంట్ల ఇంటి స్థలం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు గెలవాలని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. వైసీపీని బంగాళాఖాతంలో కలపాలని చెప్పారు. సైకో పాలన అంతం చేస్తే తప్ప మనకు భవిష్యత్తు లేదని అన్నారు. విశాఖను క్రైమ్ సిటీగా, గంజాయి కేంద్రంగా మార్చేశారని విమర్శించారు. తన సొంత పత్రిక సాక్షికి జగన్ వందల కోట్లు దోచిపెట్టాడని చంద్రబాబు మండిపడ్డారు. ఏపీ పోలీసులు హైదరాబాద్ లో గంజాయి అమ్ముతూ దొరికిపోయారని అన్నారు. అనకాపల్లి జిల్లా మాడుగులలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం చేసే బాధ్యత తమదేనని చంద్రబాబు చెప్పారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగం వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1,500 ఇస్తామని తెలిపారు. ఇంట్లో ఎంత మంది ఆడబిడ్డలు ఉంటే అందరికీ ఇస్తామని చెప్పారు. తల్లికి వందనం పేరుతో పిల్లలకు రూ. 15 వేలు ఇస్తామని అన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తామని చెప్పారు. ఆడబిడ్డల కోసం ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రంలో రెండున్నర కోట్ల మంది ఆడబిడ్డలు ఉన్నారని తెలిపారు. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పిస్తామని చెప్పారు. రైతును రాజుగా చేస్తామని.. ఏడాదికి రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే వచ్చి అందరికీ పెన్షన్ ఇస్తామని చెప్పారు. పేదలకు 2 సెంట్ల ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు. టిడ్కో ఇళ్లను ఉచితంగా ఇస్తామని చెప్పారు. సిద్ధం అన్న జగన్ సందిగ్ధంలో పడిపోయారని... ఎమ్మెల్యేలు, ఎంపీలను కూడా ట్రాన్స్ ఫర్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో జగన్ కు ఏబీసీడీలు కూడా తెలియవని చెప్పారు. జగన్ ను రాజకీయాల నుంచి తరిమేయాలని అన్నారు. అమరావతి మన రాజధాని, విశాఖ మన ఆర్థిక రాజధాని అని చెప్పారు.

# సీట్ల ముష్టి కోసం బాబు ఇంటికి పవన్

- పవన్, చంద్రబాబుపై అంబటి విమర్శలు
- బాలశౌరి ఒక బఫూన్
- మేనిఫెస్టోను మాయం చేసిన ఘనుడు చంద్రబాబు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి :** అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అంతకు ముందు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ... టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ లపై విమర్శలు గుప్పించారు. మేనిఫెస్టోను మాయం చేసిన ఘనుడు చంద్రబాబు అని అంబటి ఎద్దేవా చేశారు. సీట్ల ముష్టి కోసం చంద్రబాబు ఇంటికి పవన్ వెళ్లారని అన్నారు. పవన్ ను నమ్ముకుంటే కుక్క తోక పట్టుకుని సముద్రాన్ని ఈదినట్లేనని చెప్పారు. జనసేన కార్యకర్తలు ఇప్పటికైనా మేల్కోవాలని అన్నారు. జగన్ హామీలపై చంద్రబాబు అసత్య ప్రచారం చేస్తున్నారని అంబటి మండిపడ్డారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదని చెప్పారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రిగా చరిత్రలో జగన్ నిలిచిపోతారని అన్నారు. దుష్ట చతుష్టయం పన్నే పద్మ వ్యూహాలను ఛేదించి రాగల అర్జునుడు జగన్ అని కితాబునిచ్చారు. అన్యాయాలు, అక్రమాలు చేసిన బఫూన్ బాలశౌరి అని విమర్శించారు. టికెట్ రాలేదని పార్టీ మారుతున్నాడని దుయ్యబట్టారు. ఎవరికైనా నమ్మకద్రోహం చేసే వ్యక్తి బాలశౌరి అని అన్నారు. నారా లోకేశ్ బయట ఉంటే టీడీపీ పని అయిపోతుందనే ఆయనను బయటకు రానివ్వడం లేదని ఎద్దేవా చేశారు.

# తెలంగాణలో ప్రభుత్వం కూలిపోవడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసిన ఎంపీ విజయసాయిరెడ్డి
- ఏపీని అడ్డగోలుగా విభజించారని ఆగ్రహం
- అబద్ధాలు చెప్పి తెలంగాణలో అధికారంలోకి



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా రాజ్యసభలో వైసీపీ సభ్యుడు విజయసాయిరెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై విమర్శనాస్త్రాలు సంధించారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను కాంగ్రెస్ పార్టీ ఇష్టానుసారం విభజించిందని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చాం. రాష్ట్రంలో తప్పకుండా అధికారంలోకి వస్తామని ఆశించిన కాంగ్రెస్ కు తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని విజయసాయి వ్యాఖ్యానించారు. తెలంగాణ ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ కు భంగపాటు తప్పలేదని ఎద్దేవా చేశారు. పదేళ్ల పాటు నానా బాధలు పడిన కాంగ్రెస్ ఎట్టకేలకు అనేక అబద్ధాలు చెప్పి తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని అన్నారు. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం నిలబడదని, ప్రభుత్వం కూలిపోవడం తథ్యమని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.




# వ్యాపారవేత్తలపై రాజకీయ వేధింపులు సరికాదు

- లోక్ సభలో గల్లా జయదేవ్ వ్యాఖ్య
- మోదీ పాలనలో భారత్ ఎంతో అభివృద్ధి చెందింది
- ఎంపీగా తనకు అవకాశం కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** తాను రాజకీయాల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నానని లోక్ సభలో మాట్లాడుతూ టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ అన్నారు. తనకు ఎంపీగా అవకాశం కల్పించిన టీడీపీ అధినేత చంద్రబాబుకు కృతజ్ఞతగా ఉంటానని చెప్పారు. తనను పార్లమెంటుకు పంపిన గుంటూరు ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. సభలో ఎందరో పెద్దలు తనకు మార్గదర్శకంగా నిలిచారని చెప్పారు. ప్రధాని మోదీ ఎంతో విజన్ ఉన్న నాయకుడని జయదేవ్ ప్రశంసించారు. పదేళ్ల మోదీ పాలనలో భారత్ ఎంతో పురోగమించిందని అన్నారు. అయోధ్య రామాలయాన్ని కట్టించి, భారతీయుల శతాబ్దాల కలను మోదీ నిజం చేశారని చెప్పారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో వ్యాపారులది కూడా కీలక పాత్ర అని... ఎంతో మంది వ్యాపారవేత్తలు చట్ట సభలకు ఎన్నికవుతున్నారని జయదేవ్ తెలిపారు. వ్యారవేత్తలపై రాజకీయ కక్షలు సరికాదని... వారిపై రాజకీయ వేధింపులను నివారించాలని కోరారు. దేశం, రాష్ట్ర అభివృద్ధిలో తన వంతు పాత్రను పోషిస్తూనే ఉంటానని చెప్పారు. రాముడు 14 ఏళ్లు వనవాసం చేసినట్టు తాను కూడా రాజకీయాల్లో విరామం తీసుకుంటున్నానని... కొన్నాళ్ల తర్వాత మళ్లీ రాజకీయాల్లోకి వస్తానని తెలిపారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు వస్తున్నాయని... స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జయదేవ్ అన్నారు. ఏపీలో దొంగ ఓట్లపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. ఎన్నికల సంఘం ఉన్నతాధికారులు మరింత బాధ్యతతో విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు.

# నేను జగన్ కు మాత్రమే శత్రువును

- వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణరాజు
- తల్లిని, చెల్లెలిని తిట్టించడాన్ని జగన్ మానేయాలి
- ఆమెతో తనకు ఎలాంటి శత్రుత్వం లేదు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణరాజు నరసాపురం నుంచి టీడీపీ జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తానని ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. మరోవైపు, నరసాపురం ఎంపీ స్థానం నుంచి బీసీ సామాజికవర్గానికి చెందిన గూడూరి ఉమాబాలను వైసీపీ హైకమాండ్ బరిలోకి దింపుతోంది. ఈ నేపథ్యంలో రఘురాజు మాట్లాడుతూ... తాను సీఎం జగన్ కు మాత్రమే శత్రువునని, ఉమాబాలతో తనకు ఎలాంటి శత్రుత్వం లేదని చెప్పారు. తనపై పోటీకి రోజుకొక అభ్యర్థి పేరు చెపుతున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సొంత తల్లిని, చెల్లెలిని తిట్టించడాన్ని జగన్ మానేయాలని రఘురాజు అన్నారు. కుటుంబ సభ్యులకు మర్యాద ఇవ్వడాన్ని నేర్చుకోవాలని చెప్పారు. ఆ తర్వాతే మహిళా సాధికారిత గురించి మాట్లాడాలని అన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు మాదిరి జగన్ ఫీల్ కావొద్దని చెప్పారు. 2023లో పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామని జగన్, ఆయన మంత్రులు చెప్పారని... ఇప్పుడు 2024 వచ్చిందని అన్నారు. అవినీతికి తావు లేకుండా పోలవరంను పూర్తి చేస్తామని జగన్ ఇప్పుడు కూడా చెపుతున్నారని... ఇలాంటి నటుడిని తాను ఇంతవరకు చూడలేదని చెప్పారు. అన్నమయ్య డ్యామ్ కి గేట్లు ఏర్పాటు చేయలేని జగన్... పోలవరం ప్రాజెక్ట్ ఎలా కడతారని ఎద్దేవా చేశారు.



# రెండున్నర ఏళ్లు.. పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి..!

- పవన్ కల్యాన్ కు హరిరామ జోగయ్య లేఖ
- చంద్రబాబుకు అధికారం కోసం కాపులు పవన్ వెంట నడవడం లేదు
- 40 నుండి 60 స్థానాల్లో జనసేన పోటీ చేయాలి

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ఇప్పటికే వివిధ అంశాలపై లేఖలు రాస్తూ వచ్చిన మాజీ మంత్రి, కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు చేగొండి హరిరామ జోగయ్య.. ఇప్పుడు పవన్‌కు బహిరంగ లేఖ రాశారు.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారం నుంచి దించడమంటే చంద్రబాబును అధికారంలోకి తేవటమా? అని ప్రశ్నించారు. చంద్రబాబుకు అధికారం కోసం కాపులు.. పవన్ కల్యాణ్ వెంట నడవడం లేదన్న ఆయన.. దామాషా ప్రకారం సీట్ల కేటాయింపు లేకపోతే రాష్ట్ర ప్రయోజనాలు ఎలా కాపాడుతారు? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో 40 నుండి 60 స్థానాల్లో జనసేన పార్టీ పోటీ చేయాలని సూచించారు. అధికారంలోకి వస్తే రెండున్నర ఏళ్లు.. పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించాలని లేఖ ద్వారా డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరగకపోతే జరిగే నష్టానికి మీరే సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు చేగొండి హరిరామ జోగయ్య. ఇక, స్వాతంత్ర్యం వచ్చి నాటి నుంచి నేటి వరకు ఒక్క దామోదరం సంజీవయ్య మినహా ఇప్పటి వరకు అగ్రవర్ణాలలో 6 శాతం జనాభా ఉన్న రెడ్డి కులస్తులు, 4 శాతం ఉన్న కమ్మ కులస్తులు తప్ప 80 శాతం ఉన్న మిగిలిన బడుగు, బలహీనవర్గాల వారెవ్వరూ ముఖ్యమంత్రి పదవులు అధిష్టించి పరిపాలనా అధికారం చేపట్టిన వారు ఎవరూ లేరని పేర్కొన్నారు హరిరామ జోయ్యగ.. ఇక, ఆనాటి నుంచి 25 శాతం ఉన్న కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులస్తులకు, బీసీ కులస్తులుగా గుర్తింపు పనొందకుండా విద్య, ఉద్యోగ, రాజకీయాలలో రిజర్వేషన్స్ సౌకర్యం పొందకుండా అడ్డుకుంటున్నారనేది వాస్తవం.. యాచించే స్థితి నుంచి శాసించే స్థితికి రావాలంటే రాజ్యాధికారం దక్కించుకోవడం తప్ప వేరే మార్గలం లేదని గ్రహించిన కాపు సామాజిక వర్గం ఈ దిశగా ప్రయాణం చేయటానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయని.. ప్రజలలో మంచి చరిష్మా కలిగి పవన్ కల్యాణ్.. జనసేన పార్టీని స్థాపించి రాజ్యాధికారం దక్కించుకునే దిశగా చేస్తున్న ప్రయాణంలో.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కూడా కలుపుకుని.. ఆయనకు పూర్తి సహకారం అందిస్తూ.. ఆయనతో కలిసి ముందుకు నడుస్తున్న మాటను కాదనలేమని తన లేఖలో పేర్కొన్నారు.



# ఆన్ లైన్ లో తిరుమల వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లు

- ఇప్పటివరకు కౌంటర్ ద్వారా వీఐపీ బ్రేక్ దర్శన టికెట్ల జారీ
- భక్తులు అధిక సమయం క్యూలైన్లలో నిరీక్షించాల్సిన పరిస్థితి
- ఇకపై సిఫారసు లేఖలు అందజేసే భక్తుల మొబైల్ ఫోన్లకు మెసేజ్

**ఆంధ్రప్రదేశ్,విశాలభారతి:** తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శన టికెట్ల కోసం భక్తులు ఇప్పటివరకు ఎంబీసీ 34 కౌంటర్ వద్ద క్యూలైన్లలో నిరీక్షించాల్సి వచ్చేది. ఇకపై ఆ అవసరం ఉండదు. వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లను ఆన్ లైన్ విధానంలో అందించాలని టీటీడీ నిర్ణయించింది. సిఫారసు లేఖలు అందించిన భక్తుల మొబైల్ ఫోన్లకు టీటీడీ ఓ లింక్ ను మెసేజ్ రూపంలో పంపుతుంది. అది పేమెంట్ ఆప్షన్ కు సంబంధించిన లింకు. ఆ లింకును క్లిక్ చేసి ఆన్ లైన్ లో నగదు చెల్లిస్తే వీఐపీ బ్రేక్ దర్శన టికెట్ ను పొందవచ్చు. గత రెండ్రోజులుగా టీటీడీ ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేస్తోంది. దీనిపై భక్తుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించి, ఆ తర్వాత పూర్తిస్థాయిలో అమలు చేయనున్నారు. టీటీడీ తాజా నిర్ణయంతో, వీఐపీ బ్రేక్ దర్శనం పొందగోరే భక్తులు టికెట్ల కోసం అధిక సమయం పాటు క్యూలైన్లలో నిరీక్షించాల్సిన పరిస్థితి ఉండదు.

# టాలెంట్ టెస్ట్‌ని విజయవంతం చేయండి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు**



**తొర్రూర్, విశాలభారతి:** పదవ తరగతి విద్యార్థుల భయందోళనలు పోగొట్టడానికి వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయడానికే ఎస్,ఎఫ్,ఐ ఆధ్వర్యంలో ఈ నెల 9,10 తేదీలలో నిర్వహించే 10 వ తరగతి టాలెంట్ టెస్ట్ ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తొర్రూర్ మండలంలోని గుర్తుర్ మోడల్ స్కూల్, అమ్మపురం, తొర్రూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రచా నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ఈ టాలెంట్ టెస్ట్ పదవ తరగతి వారికి ఉపయోగంగా ఉంటుంది అని అన్నారు. కశ్చన్ పేపర్ ని మేదావుల చేత తయారు చేయబడుతుంది అని తెలిపారు. ఇందులో జిల్లా స్థాయి లో ప్రధమ ,ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఎస్,ఎఫ్,ఐ అంటే పోరాటాలే కాదు. ఇలాంటి అభినందనీయ కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ టాలెంట్ ప్రతిభ కనబరిచి గవర్నమెంట్ విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. మరిన్ని వివరాలకు 9948154021 సంప్రదించగరు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి అమీర్, నాయకులు వినయ్, మహేష్, ప్రవీణ్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**- ఎంపీడీవోలు అభివృద్ధి పనులను పరిశీలించాలి**
**- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు**



**సూర్యాపేట, విశాలభారతి:** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్. ప్రియాంక, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ. వెంకట రెడ్డి తో కలిసి పాల్గొని ప్రజల వద్ద నుండి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు జాప్యం లేకుండా పరిష్కరించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని సూచించారు.
ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తు వివరాలను శాఖల వారీగా తెలిపారు. వీటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య పిఎం విశ్వకర్మ యోజన పథకం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కిరణ్ కుమార్ ,డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, సిపిఓ వెంకటేశ్వర్లు, డిడబ్ల్యూ జ్యోతి పద్మ, డి ఎస్ సి డి ఓ దయానందరాణి ,కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి ,డిటిడిఓ శంకర్, డిఇఓ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా సర్వేధికారి నాగేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ పాల్గొన్నారు.



# భారత్ బంద్ ను జయప్రదం చేయండి

**ఐఎఫ్టియు అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేష్ హాలవత్ లింగన్న**

**మహబూబాబాద్, విశాల భారతి:** కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను, వైఫల్యాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు ఐక్యంగా కార్మికుల పారిశ్రామిక సమ్మె , గ్రామీణ భారత్ బంద్ ను నిర్వహిస్తున్నట్లు దీనిలో పెద్ద ఎత్తున రైతులు, కార్మికులు పాల్గొనాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేష్ లింగన్న లు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బట్టు అంజయ్య భవనంలో పారిశ్రామిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ పోస్టర్ లను అవిస్కరించారు. ఈ సందర్భంగా కొటేష్ లింగన్న పాల్గొని మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను ధ్వంసం చేస్తూ కార్పొరేట్లకు అమ్మేస్తున్నది ని, ప్రైవేటీకరణ విధానాలను మరింతగా పెంపొందించిందని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీ ఉన్న భర్తీ చేయకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని దానితో ఉద్యోగ, ఉపాది అవకాశాలు లేక నిరుద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కంపెనీల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతుందన్నారు. 8 గంటల పనిని రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ కార్పొరేట్లకు కార్మిక శ్రమను దోచి పెడుతున్నారని విమర్శించారు. పిఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తూ, కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి మోడీ ప్రభుత్వం స్వస్తి పలికిందని అన్నారు. దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పేదరికం, ఆకలి, నిరుద్యోగం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జబ్బార్, జిల్లా నాయకులు తెలబోయిన లక్ష్మయ్య, భానోతు లచ్చిరాం, సయ్యద్ నిజాముద్దీన్, పిన్నోజు చంద్రమౌళి, చిట్టిమల్ల అశోక్, తెలబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని జయప్రదం చేయండి

**- సేవాలాల్ సేన డోర్నకల్ ఇన్చార్జి భూక్య నరేష్ నాయక్**

కురివి, విశాలభారతి: మండల కేంద్రంలోని సేవాలాల్ సేన డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్య నరేష్ నాయక్ గారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గారి 285 వ జయంతి వేడుకలను సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నియోజకవర్గ అన్ని మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా సేవాలాల్ జయంతి వేడుకలను భోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ,ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ గారి జయంతిని అధికారిక సెలవుదినంగా ప్రకటించాలని, మరియు నియోజకవర్గానికి 20 లక్షల రూపాయల చొప్పున 10 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని అన్నారు. జయంతి వేడుకలలో ప్రతి ఒక్క బంజారా బిడ్డ పాల్గొనాలని, అలాగే హర్ ఘర్ లగాడో భోగ్ అంటే ప్రతి బంజారా బిడ్డ ఇంటి ముందు సేవాలాల్ మహారాజ్ గారిని స్మరిస్తూ భోగ్ నిర్వహించాలని అన్నారు. ఆరోజు సెలవు గనుక ఇవ్వకపోతే బంజారా ఉద్యోగస్తులందరూ సెలవు పెట్టుకోవాలని అన్నారు. జయంతి కరపత్రాల ఆవిష్కరణ చేసి రేపటి నుండి అన్ని మండల కేంద్రాల్లో మండల అధ్యక్షులు కరపత్రాలను ఆవిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని ,లాంబడి సంప్రదాయాలను గౌరవించాలని, వెంటనే నిధులు విడుదల చేస్తూ జీవో జారీ చేయాలని అన్నారు. సేవాలాల్ సేన ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాల నుండి జయంతి వేడుకలను ఘనంగా నిర్విహిస్తున్న సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు.ఈ కార్యక్రమంలో భూక్య మల్సూర్ నాయక్, భూక్య కొటేష్ నాయక్, బాదావత్ శీను నాయక్, గుగులోతు పవన్ నాయక్, కుమార్, నాయక్, రాజన్ నాయక్, గుగులోతు లక్ష్మానాయక్ , గుగులోతు బావుసింగ్ నాయక్ ,పాల్గొన్నారు



# బీసీల వాటా సాధిస్తాం

- ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్
- సాయిని నరేందర్

**దేవరుప్పుల విశాలభారతి:** నిజాం నిరంకుశ పాలనలో అమరుడైన పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో చట్టసభల్లో బిసి వాటా సాధించాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ పిలుపునిచ్చారు. చట్టసభల్లో బి.సి వాటా సాధించడం కోసం తలపెట్టిన మహా పాదయాత్ర విజయవంతం చేయడం కోసం 4వ రోజు సాగుతున్న సన్నాహక యాత్రలో భాగంగా సోమవారం జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండిలో దొడ్డి కొమురయ్య విగ్రహం వద్ద నివాళులు అర్పించి స్థానిక నాయకులతో మాట్లాడి పాదయాత్ర విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల సామాజిక రంగాల్లో మేమంతమందిమో మాకంత వాటా కావాలని పోరాటం చేస్తున్న బి.సి లు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కలిగి అభివృద్ధి చెందాలంటే చట్టసభల్లో వాటాతోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. జనాభా దామాషా ప్రకారం బి.సి. లకు చట్టసభల్లో వాటా ద్వారానే సకల సామాజిక రంగాల్లో న్యాయం జరుగుతుందని, అభివృద్ధి ప్రణాళికలు రచించే చట్టసభల్లో వాటా లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. సకల సామాజిక రంగాల్లో మేమంతమందిమో మాకంత వాటా కావాలని పోరాటం చేస్తున్న బి.సి లు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కలిగి అభివృద్ధి చెందాలంటే చట్టసభల్లో వాటాతోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. వంద కులాలుగా, వంద సంఘాలుగా, వంద ప్రాంతాల్లో విడిపోయిన బి.సి ప్రజలను మహా పాదయాత్ర ద్వారా ఐక్యం చేసి చట్టసభల్లో బి.సి ల వాటా సాధిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ఓబిసి వైస్ ఛైర్మన్ వెలుగు వనిత, నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, ఏటిగడ్డ అరుణక్క, సూరారపు రమారెడ్డి, బత్తుల రామనర్సయ్య, కొంగర నరహరి, దుబ్బకోటి ఆంజనేయులు, కె విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్య బలోపేతానికి ప్రభుత్వం కృషి

- డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్
- వీరారం హైస్కూల్లో సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన
- నూతనంగా నిర్మించిన పార్టీ గద్దెపై జెండా ఆవిష్కరణ

**మరిపెడ, విశాల భారతి:** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిన విద్యను బలోపితం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ, విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. మండలంలోని వీరారం ఉన్నత పాఠశాలలో మాజీ మంత్రి కోరిక బలరాం నాయక్ తో కలిసి రూ.13.50 లక్షలతో నిర్మాణం చేపట్టే సైన్స్ ల్యాబ్ ను ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. ముందుగా మొదటిసారిగా గ్రామానికి వస్తున్న ఎమ్మెల్యేను విద్యార్థులు పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం హై స్కూల్ హెచ్ఎం లక్ష్మి నిర్మల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చదువుతోనే పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, చిన్నప్పటినుంచి కష్టపడి చదువుతేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అన్నారు. లేని క్రమంలో గత ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన గొర్రెలను కాస్తూ చేపలను పట్టుకోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ స్కూల్లో అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని అందుకు ఉపాధ్యాయులు కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. హై స్కూల్ కు విలువైన రెండు ఎకరాల స్థలాన్ని అందించిన దాత డాక్టర్ కట్కూరి నరేందర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్య వైద్యం బలోపేతం చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలోని కొరివి మండలంలో ఏకలవ్య స్కూల్ ఏర్పాటు తన హయాంలో జరిగిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి, దాత కట్కూరి నరేందర్ రెడ్డి, మండల నాయకులు తాజుద్దీన్, గుగులోతు రవి, గ్రామ నాయకులు బుర్ర యాదగిరి, జెట్టి రాములు, మంగీలాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరపాలి

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్



**సూర్యాపేట, విశాలభారతి:** భువనగిరిలోని ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థినిలు కోడి భవ్య వైష్ణవిల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడటానికి గల కారణాలను వెలికితీయాలన్నారు. కౌన్సిలింగ్ పేరుతో అమ్మాయిలను వేధింపులకు గురిచేసిన పిఇటి,వార్డెన్, హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఆరోపణలు చేస్తున్న ఆటో డ్రైవర్ మరియు హాస్టల్ సిబ్బందిపై సమగ్ర విచారణ జరపాలన్నారు. ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలను జిల్లా కలెక్టర్ పరామర్శించకపోవడం సరికాదన్నారు. విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రతి కుటుంబానికి 20 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ

- ప్రధాన రహదారులను పునవర్ధన చేపడతాం
- సుమారు 5 లక్షల మందికి పైగా తుంగతుర్తి 100 పడకల ఆసుపత్రి ద్వారా వైద్య సహాయం



తుంగతుర్తి విశాలభారతి: ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతి వ్యక్తికి ఆరోగ్య సరిగా ఉంటే అంతకన్నా మహాభాగ్యం ఏది లేదని అందుకే పేద ప్రజానీకానికి అవసరమయ్యే వైద్య సదుపాయం అందుబాటులో ఉండడానికి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ కి భూమి పూజ నిర్వహించడం జరిగిందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో 44 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం కానున్న 100 పడకలాసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే తుంగతుర్తి ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో మాట్లాడి కావాల్సినన్ని నిధులు మంజూరు చేయాలని కోరామని అందులో భాగంగానే ఆసుపత్రి నిర్మాణం ప్రారంభం సత్వరమే నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వచ్చే 18 నెలల ఈ ఆస్పత్రి నిర్మాణం పూర్తి అవుతుందని దాని ద్వారా సుమారు 5 లక్షల మందికి పైగా పేద ప్రజానీకానికి వచ్చే సేవలు అందుతాయని అన్నారు నియోజకవర్గంలోని తుంగతుర్తి తిరుమలగిరి అర్వపల్లి నాగారం మద్దిరాల నూతనకల్లు మండలాలతో పాటు పక్క జిల్లాల నుండి సమీప గ్రామంలో ప్రజలకు కూడా వైద్య సదుపాయం అందుతుందని అన్నారు. తుంగతుర్తి మండలంలోని పలు రోడ్ల నిర్మాణాలకు త్వరలో నిధులు మంజూరు అవుతాయని తుంగతుర్తి అంబేద్కర్ సెంటర్ నుండి వెంపటి రోడ్డు అలాగే నేషనల్ హైవే 365 వరకు వెలుగు పెళ్ళి రోడ్డు అదే విధంగా సంఘం కోడూరు రోడ్లను త్వరలోనే మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించినట్లు తెలిపారు.తుంగతుర్తి నియోజకవర్గం గ్రామం గ్రామంలో తను ఉద్యమ కాలంనాడు పర్యటించానని ఎక్కడ ఏ సమస్య ఉందో తనకు అవగాహన ఉందని అంచలంచెలుగా ఆ సమస్యలు పరిష్కరిస్తామని తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం తప్పక తీర్చుకుంటానని ప్రజల హర్షద్వారల మధ్య ఎమ్మెల్యే ప్రకటించారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక యుగేందర్ రావు, డి ఎం హెచ్ వో కోటచలం, ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ నిర్మల్ కుమార్, తాసిల్దార్ యాదగిరి రెడ్డి, ఎంపీడీవో బీపీ సింగ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకన్న యాదవ్, తిరుమల ప్రగడ కిషన్ రావు, రెక్కినేని శ్రీనివాస్ రావు,ముక్కాల అవిలిమల్లు, మాన్సింగ్, మద్దికృష్ణమూర్తి, అధికారులు పాల్గొన్నారు.



# ఉద్యమాలకు సిద్ధం కావాలి

- ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం కావాలి
- కేంద్రం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుంది
- సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

**పినపాక, విశాలభారతి :** ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. సోమవారం పినపాక మండలం ఈ. బయ్యారం క్రాస్ రోడ్ లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో నట్టి శంకరయ్య అధ్యక్షతన కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య హాజరై మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే, రక్షణ, విద్యుత్ తో పాటు పలు ప్రభుత్వ రంగ సంస్థలను, పబ్లిక్ సర్వీస్ లను ప్రైవేటు పరం చేయాలని చూస్తుందని ఇది సరైన పద్దతి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. అలాగే ఉద్యోగాల్లో కాంట్రాక్టు పద్ధతి రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు. ధరల పెరుగుదల అరికట్టి ఆహార వస్తువులు నిత్యవసర వస్తువులపై జిఎస్టిని ఉపసంహరించుకుని పెట్రోల్, డీజిల్,కిరోసిన్, వంట గ్యాస్ లపై ఎక్సైజ్ సుంకం తగ్గించి ప్రజలను ఆదుకోవాల న్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర మోడీ ప్రభుత్వం తిరిగి రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను మోసం చేసే కుట్ర పన్నుతుందని ఈ కుట్రలను తిప్పికొట్టి ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్మిలోకానికి పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. దేశంలోని ఖనిజ సంపదను, వ్యవసాయాన్ని, పరిశ్రమలను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ గ్రూపులకు అప్పగిస్తున్నారని, ఈ కార్పొరేట్ గ్రూపుల అవసరాలకు అనుగుణంగా చట్టాలను సవరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న, మండల కమిటీ సభ్యులు దుబ్బా గోవర్ధన్, మడివి రమేష్,జోగయ్య,కారం రమేష్, బొగ్గం శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# అంధకారంలో లంకమల్లారం పంచాయతీ

- రహదారులు లేక ఇబ్బందులు
- అస్తవ్యస్తంగా మిషన్ భగీరథ పైపులు
- సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు

**మణుగూరు, విశాలభారతి :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్ స్ట్ )సి పిఎం మణుగూరు మండల కమిటీ బృందం మణుగూరు మండలంలోని లంక మల్లారం గ్రామపంచాయతీ, బ్రహ్మంగారి గుట్ట లో పర్యటించారు. అక్కడ ఉన్న 300 కుటుంబాల ప్రజల స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ బ్రహ్మంగారు గుట్టలో ఉంటున్నటువంటి ప్రజలకు సిపిఎం ఆనాడు పోరాటం చేసి ఇంటి స్థలాలు ఇచ్చి ప్రజలకు అండగా ఉందని ప్రస్తుతం అధికారంలో ఉన్న పాలకులు ఆ ఊరును మరచిపోయారన్నారు. రోడ్లు డ్రైనేజ్ వ్యవస్థ మిషన్ భగీరథ పైప్ లైన్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని అధికారులు స్పందించి రమేష్ ఇంటి దగ్గర నుంచి సుధ ఇంటి వరకు సీసీ రోడ్లు వేయాలని అన్నారు. మిషన్ భగీరథ పైపులు అద్వానంగా కుప్పలు కుప్పలుగా నేలపై ఓపెన్ గా ఉన్నాయని గ్రామానికి ఇరువైపులా కరెంట్, ఇల్లు లేని పేదలకు ఇల్లు, ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. చెత్త చెదారం తో లంక మల్లారం గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని పర్యటన సందర్భంగా తెలియపరిచారు. స్పెషల్ అధికారులు లంక మల్లారం గ్రామ ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల్ని ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు, ఉపతల నరసింహారావు, మండల కమిటీ సభ్యులు ములకల ఉత్తం, బొల్లం రాజు. ఉప్పలయ్య గ్రామ ప్రజలు రామ్మోహన్ రావు. కనకాచారి. సుధీర్, రమాదేవి, రేగుంట లత, తదితరులు పాల్గొన్నారు.

# బంద్ జయప్రదం చేయండి

**నెమ్మాది వెంకటేశ్వర్లు**



**సూర్యాపేట, విశాలభారతి :** ఫిబ్రవరి 16న జరుగు పారిశ్రామిక గ్రామీణ బంద్ సంధర్బంగా సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె గోడ పత్రిక ను విడుదల చేసిన తర్వాత సంతకాల సేకరణ సేకరణ చేశారు. ఈ సంధర్బంగా ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతం లో ఎన్నడూ లేని విధంగా అసంఘిటిత కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో ముఠా మేస్త్రి భూపాల్, సైదులు, వెంకన్న నాగరాజు, శ్రీను ,లింగయ్య , తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
5
మంగళవారం,
06.02.2024
హైదరాబాద్



## శివాలయంలో ఆశాదీప్ రెడ్డి ప్రత్యేక పూజలు

**కల్వకుర్తి, విశాల భారతి:**కల్వకుర్తి మండల పరిధి తాండ్ర గ్రామంలోని శివాలయ దేవస్థానంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆశాదీప్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే శివ నామస్మరణతో శివాలయంలో శివ స్వాములతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధర్మం అనేది మనిషి సృష్టించింది కాదని ధర్మాన్ని దైవం సృష్టించిందని అన్నారు. మనిషి ఉన్నా లేకున్నా సృష్టి ఉన్నంతవరకు ధర్మం ఉంటుందని చెప్పారు. ఆ పరమేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసి మెలసి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్టు ఆశాదీప్ రెడ్డి తెలిపారు.



## నారాయణఖేడ్ నుండి పండరీపూర్ వరకు దిండి యాత్ర

**నారాయణఖేడ్, విశాల భారతి:**నారాయణఖేడ్ పట్టణంలోని రామ్ మందిర్ నుండి మహారాష్ట్రలో పుణ్యక్షేత్రమైనటువంటి పండరిపూర్ దిండి యాత్రను కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ దిండి యాత్రలో సుమారు 500 మంది పాదయాత్రగా ఈనెల 17వ తేదీన పండరిపూర్ కు చేరుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డిసిసిబి ప్రధాన కార్యదర్శి, చంద్రశేఖర్ రెడ్డి, ఖేడ్ మాజీ సర్పంచ్ అప్పారావు శట్కర్, కౌన్సిలర్లు, వివేకానంద ఆనంద్ స్వరూప శెట్కర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని జిఎంకు వినతిపత్రం

**మందమర్రి టౌన్, విశాల భారతి:**మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బ్లడ్ బ్యాంక్ లో రక్త నిలువలు తగ్గినందున సింగరేణి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ సింగరేణి ఏరియా జీఎం మనోహర్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో రక్తనిల్వలు తగ్గాయని, రక్తదాన శిబిరాలు నిర్వహించి, తలసేమియ వ్యాధిగ్రస్తుల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా జిఎం ఏ మనోహర్ సానుకూలంగా స్పందిస్తూ ఏరియాలోని వృత్తి శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న అప్రెంటిస్ లతో రెండు రోజుల్లో రక్త దాన శిబిరాలు నిర్వహించి, తలసేమియా వ్యాధిగ్రస్తులకు అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ పాల్గొన్నారు.



## ఐదేళ్లుంటే రాష్ట్రాన్నే ఆంధ్రాకు అప్పగిస్తరు

- రెండు నెలలు అధికారంలో ఉంటేనే నీటిని ఇచ్చేశారు
- దక్షిణ రాష్ట్రాల్లో ఏ పార్టీ మూడోసారి అధికారంలోకి రాలేదు
- కాంగ్రెస్ నాయకులు సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారు
- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**విశాలభారతి,హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ రెండు నెలలు అధికారంలో ఉంటేనే ఆంధ్రాకు నీటిని అప్పగించారని.. ఐదేళ్లు అధికారంలో ఉంటే రాష్ట్రాన్నే అప్పగిస్తారని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిపిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. దుర్మార్గమైన కాంగ్రెస్, బీజేపీ అబద్ధాల ప్రచారం, నిరుద్యోగ నోటిఫికేషన్‌తో ఓటమి.. తెలంగాణ అభివృద్ధి పక్కకు నెట్టి బీజేపీపై అబద్ధాల ప్రచారం చేశారు. దక్షిణ రాష్ట్రాల్లో ఏ ఒక్క పార్టీ మూడోసారి అధికారంలోకి రాలేదన్నారు. కానీ, బీఆర్ఎస్ వచ్చే అవకాశం ఉన్న ఓటమి జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనపై దృష్టిపెట్టకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కేసీఆర్‌పై విరుచుకుపడుతున్నారన్నారు. విజన చట్టాన్ని తయారు చేసిందే కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. మోదీ 9ఏళ్ల పాలనలో ఆంధ్రా, తెలంగాణ నీటి వాటాలను పంపిణీ చేయలేదన్నారు. కానీ, బీజేపీ విమర్శించకుండా బీఆర్ఎస్‌ని విమర్శిస్తున్నారన్నారు. ఆంధ్ర మీడియా సంస్థలు తెలంగాణ రాష్ట్రంపై జరుగుతున్న వాటిని ఎప్పుడయినా చూపించాయా..? అంటూ ప్రశ్నించారు. అన్నీ అమ్ముడుపోయిన సంస్థలేనన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో పంటల సాగు తగ్గిందని.. నీటిని కోసం, కరెంట్ కోసం ఎదురుచూపులు మొదలయ్యాయన్నారు. చేజారిన ఏడు అసెంబ్లీ స్థానాలు కాపాడుకోవాలంటే పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకోవాలన్నారు. ఇందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

# సీఎం సారూ.. అబద్ధాలు ఎందుకు?

- మీరు రెచ్చగొట్టినా మేం రెచ్చిపోము
- మేం ఎప్పటికీ ప్రజల పక్షమే.. !
- మేం బయటకు వచ్చాక పోతిరెడ్డిపాడు మీద జీవో వచ్చింది
- పచ్చి అబద్ధాలు చెబుతున్న ముఖ్యమంత్రి
- ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి ఇచ్చేందుకు ఒప్పుకొని ఇప్పుడు డ్రామాలా?
- ఎమ్మెల్యే హరీశ్ రావు ఫైర్



**విశాలభారతి,హైదరాబాద్:**సీఎం రేవంత్ రెడ్డి నోరు జారినా.. రెచ్చగొట్టినా.. మేం రెచ్చిపోం.. తెలంగాణ హక్కుల కోసం పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాం. మేం అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. మేం ప్రజలపక్షమే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ మీడియా సమావేశంలో వితండవాదం తప్ప మరేమి లేదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై వ్యక్తిగత దూషణాలకు పాల్పడ్డారు. సీఎం సన్నద్ధత కాకుండా మీడియా సమావేశం పెట్టారు. సన్నద్ధత కాకుండా వస్తే అడ్డంగా దొరికిపోతారు. మేం మంత్రులుగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు జీవో వచ్చిందని రేవంత్ అన్నారు. మేం రాజీనామా చేసి బయటకు వచ్చిన 3 నెలలకు జీవో వచ్చింది. తెలంగాణకు అన్యాయం చేస్తే పదవులను గడ్డిపోచల్లా వదిలేశాం. పోతిరెడ్డిపాడు కోసం వైఎస్ 2005, సెప్టెంబర్ 13న జీవో తెచ్చారు. 2005, డిసెంబర్ 19వ తేదీన వైఎస్ మరోసారి జీవో తెచ్చారు. మేం 2005, జులై 4న వైఎస్ సర్కార్ నుంచి బయటకు వచ్చాం. మేం పదవుల కోసం పెదవులు మూసుకోలేదు. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్, ఆయన మంత్రులే. పోతిరెడ్డిపాడు జీవోకు వ్యతిరేకంగా అసెంబ్లీని స్తంభింపజేశాం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేది లేదని ప్రభుత్వం రంకెలేస్తుంది. కేఆర్ఎంబీలో ప్రాజెక్టులను అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ, ఏపీ అధికారులు డ్యామ్‌పైకి వెళ్లాలంటే కేఆర్ఎంబీ అనుమతి కావాలి. ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతను కేఆర్ఎంబీకి ఇచ్చేందుకు అధికారులు ఒప్పుకున్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించారని పత్రికల్లో వార్తలొచ్చాయి. వార్తలు తప్పు అయితే ప్రభుత్వం ఎందుకు వివరణ ఇవ్వలేదు. ప్రాజెక్టులను అప్పగించడం నిజం కాకపోతే ఎందుకు స్పందించలేదు. రాష్ట్ర ప్రయోజనాలపై రేవంత్ రెడ్డికి సోయిలేదు. కేఆర్ఎంబీ సమావేశంలోనే ప్రాజెక్టులను అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించారు కాబట్టే.. ఉద్యోగులు, వారికిచ్చే జీతాల ప్రస్తావన వచ్చింది. కేఆర్ఎంబీ ప్రాజెక్టులు అప్పగించి దాన్ని మాయ చేసేందుకు రేవంత్ డ్రామాలు ఆడుతున్నారు. కీలకమైన కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతకు సంబంధించిన మినిట్స్‌ను చెక్ చేసుకోవాలన్న సోయి కూడా లేదా..? మినిట్స్ తప్పుగా రాశారని చెప్పడం తప్పును కప్పిపుచ్చుకునే చర్య. ఒక తప్పును కప్పిపుచ్చుకునేందుకు మళ్లీ మళ్లీ తప్పులు చేస్తున్నారు. రేవంత్ సర్కార్ డ్రామాలు ప్రజలకు తెలిసిపోయాయి. అందుకే కేసీఆర్‌పై బురద జల్లేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారు. ప్రాజెక్టులను అప్పగిస్తూ కేసీఆరే సంతకం చేశారని సీఎం చెప్పారు. అసలు కేఆర్ఎంబీ సమావేశానికి కేసీఆర్ హాజరుకాలేదు. ఇంతకంటే అబద్ధాల ముఖ్యమంత్రి ఉంటారా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై కేసీఆర్ స్పందించలేదని సీఎం చెప్పారు. రాయలసీమ ఎత్తిపోతలపై స్టే తీసుకొచ్చిందే బీఆర్ఎస్ కదా..? కృష్ణాలో మన నీటి వాటా కోసం కేసీఆర్ పదేండ్లు పోరాడారు. సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. రేవంత్ అబద్ధాలను ప్రజలు గుర్తించాలి. నాడు పోతిరెడ్డిపాడు విషయంలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి నోరు మెదపలేదు. పదవుల కోసం పార్టీ మారిన చరిత్ర మీది. ప్రజల కోసం త్యాగాలు చేసిన చరిత్ర మాది. పదవుల కోసం పెదవులు మూసుకున్న చరిత్ర మీది. ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా పని చేయాలి. తెలంగాణకు అన్యాయం చేస్తుంటే పదవులను గడ్డిపోచల్లా వదిలేశాం. రాజకీయాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే బీఆర్ఎస్ ప్రాధాన్యత. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వంతో కలిసి వస్తాం. అఖిలపక్షం ఏర్పాటు చేయండి.. ఢిల్లీకి వెళ్దామని సూచించారు. బేషజాలకు వెళ్లకుండా ప్రజలకు సీఎం రేవంత్ క్షమాపణలు చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.






## విద్యార్థులకు విపత్తులపై అవగాహన సదస్సు

**మందమర్రి టౌన్, విశాల భారతి:**మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల ఎన్డిఆర్ఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో సోమవారం బెటాలియన్ టీం కెప్టెన్ బిటెన్ సింగ్,15 మంది ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది పాఠశాల విద్యార్థులకు కొన్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా మనల్ని మనం కాపాడుకుంటూ, ఇతరులకు ఎలా సహాయం చేయాలని, ఎటువంటి ప్రథమ చికిత్స అందించాలనే అంశాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్డిఆర్ఎఫ్) 10వ బెటాలియన్ టీం కెప్టెన్ బిటెన్ సింగ్ మాట్లాడుతూ అనుకోని ప్రమాదం(విపత్తు) సంభవించినప్పుడు సరైన సమయంలో సరైన నిర్ణయాలతో ప్రమాద తీవ్రతను చాలా వరకు తగ్గించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి మండల తహశీల్దార్ చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారి జాడి పోచయ్య, జిల్లా సెక్టోరియల్ అధికారి సత్యనారాయణ మూర్తి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తుఫానులు, వరదలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు లాంటి విపత్తులు సంభవించినప్పుడు మనల్ని మనం కాపాడుకోవడం తోపాటు మన చుట్టూ ఉన్నా వారిని ఎలా రక్షించాలి, ఎటువంటి ప్రథమ చికిత్స చేయాలి అనే అంశాలపై విద్యార్థులకు ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది చక్కగా వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ధరణి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**నల్లగొండ,విశాలభారతి:**తెలంగాణ ధరణి టెక్నికల్ స్టాఫ్ చెందిన ఉద్యోగులు సమస్యలని పరిష్కరించాలని కోరుతూ టీపీసీసీఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం టిపిసిసి ఇన్సూరెన్స్ విభాగం చైర్మన్ మల్లాది పవన్ కి, ధరణి కమిటీ మెంబర్ కోదండ రెడ్డి లకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధరణి టెక్నికల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సమస్యల పరిష్కారానికి ఇచ్చిన వినతి పత్రాన్ని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఓ ఎస్ డి అజిత్ రెడ్డి లకు పంపించారు. మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెల్లి పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ధరణి టెక్నికల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమానికి 20 వేల కోట్లు కేటాయించండి

- సబ్ ప్లాన్ కు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు
- ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**తెలంగాణలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఎన్నో హామీలు ఇచ్చిందని, బడ్జెట్ లో నిధులు కేటాయించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. బీసీ సంక్షేమం కోసం 202425 బడ్జెట్ లో రూ. 20 వేల కోట్లు కేటాయించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఎమ్మెల్సీ కవిత విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం నాడు ఆర్థిక మంత్రి భట్టికి ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు.

**పూలే బీసీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధత**

మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధత కల్పిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ చేర్చిందని తన లేఖలో ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. బీసీ సంక్షేమానికి రానున్న ఐదేళ్లలో రూ. లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఎంబీసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కూడా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని కవిత ప్రస్తావించారు. అలాగే, ప్రతి జిల్లా కేంద్రంలో రూ. 50 కోట్ల వ్యయంతో ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్యత భవనాలను నిర్మిస్తామని కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిందని లేఖలో తెలిపారు. బీసీల సంక్షేమం కోసం ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ తాజా బడ్జెట్ లో రూ. 20 వేల కోట్లు కేటాయించాలని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కోరారు. ఈ నిధుల కేటాయింపు ద్వారా కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చినట్లవుతుందని, బీసీలు మరింత అభివృద్ధి చెందడానికి ఈ నిధులు దోహదపడుతాయని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేయాలని, అందుకు బీసీలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన టీఎన్జీవో నాయకులు

**హౌసింగ్‌సొసైటీకి నిధులు మంజూరు చేయాలని విన్నపం**



**విశాల భారతి, సిటీబ్యూరో:** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ మ్యూచువల్లి హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు, మాజీ తెలంగాణ శాసనమండలి చైర్మన్ కనకమామిడి స్వామి గౌడ్ టీఎన్జీవో హైదరాబాద్‌జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ మ్యూచువల్లి హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేని, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, తెలంగాణ సీఎం ఎ. రేవంత్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీకి ప్రత్యేకంగా రూ. 20 కోట్లు మంజూరు చేయాలని, హౌసింగ్ సొసైటీ రెండో ఫేజ్‌రిజిస్ట్రేషన్ అనుమతి ఇవ్వాలని అధ్యక్షుడు స్వామి గౌడ్, సీఎం కు విన్నవించుకున్నారు. వెంటనే గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, అతి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

## కాంగ్రెస్‌పై ప్రజల్లో భ్రమలు తొలిగిపోతున్నాయి

- ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నాం
- ప్రజల తీర్పే శిరోధార్యం
- గ్యారంటీలకు ఆశపడి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారు
- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**విశాలభారతి,హైదరాబాద్:**అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నాం. ప్రజల తీర్పే శిరోధార్యమని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ క్యాడర్‌కు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, పార్టీ, ప్రభుత్వానికి సమన్వయం లోపించడం, ఆన్‌లైన్ పథకాల వల్లే ఓడిపోవాల్సి వచ్చిందని రివ్యూలో తెలిసిందన్నారు. అలాగే ఎమ్మెల్యేలకే పూర్తి అధికారం ఇవ్వడంతో క్యాడర్‌ను కొందరు ఎమ్మెల్యేలు పట్టించుకోలేకపోవడం వల్లే ఓడినట్లు చెప్పారు. ఓటమితో కుంగిపోవాల్సిన అవసరం లేదు. ఎన్నికల్లో గెలుపు, ఓటమి సహజం అన్నారు. కేసీఆర్ పథకాలు ప్రజల్లో ఇంకా మెదులుతున్నాయి. కాంగ్రెస్ గ్యారంటీలకు ఆశపడి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. ప్రజల్లో ఉన్న భ్రమలు మెల్లమెల్లగా తొలగిపోతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ 420 హామీలను ఇచ్చింది. 420 అంటేనే మోసానికి మారుపేరని గుర్తు చేశారు. తెలంగాణ ఆత్మగౌరవం బీఆర్ఎస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. తెలంగాణ కోసం కొట్లాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, తెలంగాణకు నష్టం జరిగితే బీఆర్ఎస్ చూస్తూ ఊర్కోదన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు

## ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రండ రేవంత్‌రెడ్డి

- వందేళ్లలో జరగని అభివృద్ధి పదేళ్లలోనే కేసీఆర్ చేసి చూపించారు
- బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం నీ గురువు వల్లే కాలేదు
- ప్రభుత్వం ఎప్పుడు కూలుతుందో వారికే తెలియదు
- మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



విశాలభారతి,హైదరాబాద్:
ఉద్యమ నేత కేసీఆర్ పోరాట ఫలితంగానే తెలంగాణ వచ్చింది. 14 ఏళ్లు ఉద్యమాలు చేసి పదవులకు రాజీనామాలు చేసి ఆమరణ దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో జరిగిన ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. వందేళ్లలో జరగని అభివృద్ధి పదేళ్లలోనే కేసీఆర్ చేసి చూపించారు. మొన్న జరిగిన ఎన్నికల్లో కేవలం 1.8% ఓట్లు మాత్రమే తేడాతో కాంగ్రెస్ గెలిచిందన్నారు. అసత్య ప్రచా రాలతో ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుపోకపోవడం వల్ల బీఆర్ఎస్‌కు స్వల్పంగా నష్టం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 50 రోజుల్లోని 14 వేల కోట్ల అప్పులు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు అప్పులు చేశాడో ప్రజలకు వివరించాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రండ రేవంత్ రెడ్డి అని ఆక్షేపించారు.బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం నీ గురువు చంద్రబాబు వల్లనే కాలేదు. రేవంత్ రెడ్డి నిన్ను ప్రజలే బొంద పెట్టే రోజులు ముందున్నాయని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగే సంసారం కాదన్నారు. ఇది ఎప్పుడు కూలుతుందో వారికే తెలియదు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేము కూల్చాలని చూడటం లేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన కేసీఆర్‌ను రండ అని అంటున్న రేవంత్ రెడ్డి 420 హామీలు ఇచ్చి అమలు చేయ లేని రండవి నువ్వే అని విమర్శించారు. రాబోయే ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.



# భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**నాచారం,విశాలభారతి:**మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్వీ నగర్ కాలనీ నుంచి భవాని నగర్ రోడ్ నెంబర్ 5, పెద్దనాల వరకు రూపాయలు 27 లక్షల తో చేపటనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశలవారీగా డివిజన్లో భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. పనులలో అలసత్వం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సంతోష్, డిజిఎం సతీష్, మేనేజర్ సందీప్, కాలనీవాసులు నెమలి రవికుమార్, శ్రావణ్, రవి చారి, చంద్రకాంత్ యాదగిరి, బీఆర్ఎస్ నేతలు వాసు గౌడ్, కటార్ల భాస్కర్, హమాలీ శీను, కుంటి కృష్ణ,శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి సత్తయ్య, అనీల్, లంబు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి సేవలు అందించాలి

**త్రిపుర గవర్నర్ ఎన్ ఇంద్రసేనా రెడ్డి**

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**రాజ్ భవన్ లో త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్ర సేనా రెడ్డిని కలిసి గవర్నరుగా పదవీ భాధ్యతలు చేపట్టిన సంధర్భంగా కేంద్ర ఫిల్మ్ సేన్సార్ బోర్డు సభ్యులు ప్రముఖ వాస్తు నిపుణులు పెంటపాటి కృష్ణాదిశేషు శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ ని శాలువతో సత్కరించి తను రాసిన ఈనాడు వాస్తు పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ పదవీ విరమణ తరువాత ప్రతీ ఒక్కరు అవకాశం ఉన్న మేరకు సమాజానికి సేవలు అందించడం అవసరమన్నారు. గవర్నర్ ని కలిసిన వారిలో లక్ష్మీకాంతం విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి డా. ఎమ్ ఎస్ రాజు,విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ సిఈఒ సత్య వోలు రాంబాబు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

- "ముదిరాజ్ మత్స్యకార సంఘాలు
- అన్నాస్ కుంటలో నీటి పారుదల, టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి సర్వే..
- 10 కోట్ల విలువ చేసే భూమి గా అంచన..
- బఫర్ జోన్ ఎఫ్ టి ఎల్ పరిధిలో అక్రమ ప్రహరీ నిర్మాణం గుర్తించిన అధికారులు.



**బోడుప్పల్,విశాలభారతి:**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్నాస్ కుంటలో నీటి పారుదల, టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి సర్వే నిర్వహించగ కుంటని ఆనుకొని ఉన్న బహుళ అంతస్తు బిల్డింగ్ కాపౌండ్ వాల్ బఫర్ జోన్ లోకి రావడం కనుగొన్నరు. దీని విలువ సుమారు 10 కోట్లు ఉంటుందని, ఈ విషయమై కమిషనర్ ని కూడా కలిసి వివరించగా సదరు ప్రాంగణం బఫర్ జోన్ కి వస్తే నిర్మాణాన్ని తొలగిస్తామని చెప్పారని, బఫర్ జోన్ ఎఫ్ టీ ఎల్ పరిధి లో గల అక్రమాలు ఎక్కడ జరిగిన ఉపేక్షించేది లేదు అని ముదిరాజ్, మత్స్యకారా సంఘాల నాయకులు హెచ్చరించారు. ఇలాంటి ప్రభుత్వ స్థలాలు అక్రమాలకు గురి అవుతూనే ఉన్నాయని, అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలబి వారు కోరుతున్నారు.

# బీఎస్పీ మేడ్చల్ అధ్యక్షులుగా ఇటికాల అంబేడ్కర్ నియామకం..

- ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తా
- వచ్చేది బహుజన రాజ్యమే



**మేడిపల్లి,విశాలభారతి:** ప్రజాసమస్యలపై నిరంతరం పని చేస్తు.. ప్రజల మధ్యన ఉంటానని ..బహుజన్ సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన అధ్యక్షులు నియమితులైన ఇటికాల అంబేడ్కర్ అన్నారు.ఈ సందర్భంగా ఇటికాల అంబేడ్కర్ మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షులుగా నిమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు . అర్. ఎస్ ప్రవీణ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. అదేవిధంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ నాయకులకు, జిల్లా కమిటి నాయకులకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. మేడ్చల్ జిల్లాలో అందరితోసమన్వయం చేసుకుంటూ అందరితో కలిసి స్నేహపూర్వక భావంతో ప్రతి ఒక నాయకుని కార్యకర్తల సలహాలు సూచనలతో పార్టీ నీ ముందుకు తీసుకెల్తనని తెలిపారు. ప్రజ సమస్యలపై నిరంతరం పని చేస్తు ప్రజల మధ్యన ఉంటూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల కోసం సమయాత్తమవుతు పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడానికి సాయశక్తులు ఉపయోగించి పార్టీ కోసం పనిచేస్తానని అన్నారు.

# నూతన విద్యావిధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

- ఏఐ ఎస్ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దినేష్ శ్రీరంగరాజ్.
- దేశవ్యాప్తంగా ఐదు కోట్ల సంతకాల సేకరణ



**మేడిపల్లి,విశాల భారతి:** అణగారిన వర్గాలకు విద్యను దూరం చేసే, నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని ఏ ఐ ఎస్ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దినేష్ శ్రీరంగరాజ్ పిలుపునిచ్చారు. ఎన్ ఈ పి కి వ్యతిరేకంగా మేడ్చల్ జిల్లా కేంద్రంలోని ఉప్పల్ డిపో వద్ద ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యా కాషాయీకరణ, విద్యా ప్రైవేటీకరణ కోసమే నూతన విద్యా విధానాన్ని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం2020 సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తిరస్కరించాలని కోరారు. దేశంలో జాతీయ విద్యా విధానం వల్ల దాదాపు 90% విద్యార్థులు నాణ్యమైన విద్య పొందే హక్కును కోల్పోతారని, విద్యా వ్యాపారీకరణ వలన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు సామాజిక న్యాయం దూరం చేసే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వానికి బదులు హిందుత్వ రాజ్యాన్ని స్థాపించడానికి బాటలు వేస్తున్నారని ఆరోపించారు.

**ఏ ఐ ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ..**

నూతన జాతీయ విద్యా విధానంలో ప్రైవేటు విశ్వ విద్యాలయలను, విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతిస్తారని తెలిపారు. ఇప్పటికే పేద వర్గాలకు అందని ద్రాక్షగా మారిన విద్య, ఎన్ ఈ పి అమలుతో విద్యకు మరింత దూరం చేయబడుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఎన్ ఈ పి కి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫిస్ బేరర్లు గ్యార క్రాంతి , గ్యార నరేష్, రెహమాన్ , నెల్లి సత్య ,మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ , ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు గోపి , అరవింద్ , శివ , రాము , వెంకట్ , తదితరులు పాల్గొన్నారు.



# కబ్జాకోరుల నుంచి ప్రభుత్వ భూములు కాపాడండి

- ప్రభుత్వ భూముల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కృషి
- ప్రభుత్వ భూములపై "ప్రజావాణి"లో ఫిర్యాదు
- తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు.

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 'కాదేది అనర్హం కబ్జాలకు' అన్న చందంగా పరిస్థితులు తయారయ్యాయి. ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజలకు సేవ చేయాల్సిన ప్రజాప్రతినిధులు కంచ చేను మేసిన చందంగా ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ నడుము కట్టింది , పర్వతపూర్ లో స్మశాన వాటిక డంపింగ్ యార్డులకు కేటాయించిన సర్వే నం 1,10, మరియు 11 లలో గల ప్రభుత్వ భూముల కబ్జాలకు గురయ్యాయని ముస్లిం,క్రిస్టియన్, మైనార్టీ నాయకులతో కలిసి తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఈరోజు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం "ప్రజావాణి"లో కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ పీర్జాగూడ కార్పొరేషన్ పరిధిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను పరిరక్షించి భావితరాలకు అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందని, హిందూ, ముస్లిం,క్రిస్టియన్ మైనార్టీ నాయకులతో తో కలిసి ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసామని, త్వరలోనే కబ్జాకు గురైన భూములపై చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని తుంగతుర్తి రవి అన్నారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ముదిగొండ రమేష్,మజర్, నాగరాజు, యాసారం నగేష్,వంగూరి పరమేష్, ఉదయ్ రాజ్ గౌడ్,అమర్, కరీం మరియు క్రిస్టియన్ ముస్లిం కమిటీ సభ్యులు చార్లెస్, జాకిర్ హుస్సేన్, హసన్ చాచా, రంగా రావు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ లను సన్మానించిన అధికారులు

**మంచిర్యాల, విశాల భారతి:**ఐదేళ్ల పదవి కాలం ముగించుకున్న మండల సర్పంచ్లకు కాసిపేట మండల పరిషత్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి, సన్మానించిన అధికారులకు సర్పంచులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఐదేళ్లపాటు తన పంచాయతీ అభివృద్ధికి పాటుపడిన పలు విషయాలను గుర్తుచేసుకొని, స్మరించుకున్నారు. ప్రజలకు మరోమారు సేవ చేసే అవకాశం రావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు.





# జీడిపల్లి ఉర్సు జాతరకు ఏర్పాట్లు పూర్తి

**కల్వకుర్తి, విశాల భారతి:**మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో వెలసిన హజరత్ కాజా పట్టి నవాజ్ దర్గా ఉర్సు ఉత్సవాలకు ముస్తాబయింది. ఈనెల 6వ తేదీన ప్రారంభమై 8వ తేదీ వరకు ఘనంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 6వ తేదీన మంగళవారం రోజున రాత్రి 10 గంటలకు ఖాజా బందే నవాజ్ దర్గాలో గంధం ఎక్కించబడునని, పరిసర ప్రాంతాలు మార్చాల, రాచాలపల్లి, వెంకటపూర్, ఎల్లికట్ట, జిడిపల్లీ, రేవల్లి, మాధారం, సిర్సవాడ, కుర్మిద్ద పలు గ్రామాల నుంచి గంధం (సందల్) దర్గాలో సమర్పిస్తారని నిర్వాహకులు ఖాజా జియవుద్దిన్, పాషా మైనొద్దిన్, తాజుద్దీన్, నజీరొద్దిన్, నసీరోద్దిన్, బషీరొద్దిన్, మహిముద్, జలీల్, మోయిన్ ఖాన్, బాబా తెలిపారు. 7వ తేదీన బుధవారం ఫాతేహలు, కందూర్ల కార్యక్రమాలు, 8 తేదీన గురువారం దివ్య ఖురాన్ పఠనము, సమాప్తం కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు



# గద్దర్ సంస్మరణ సభకు ఆశాదీప్ రెడ్డి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, విశాల భారతి:**ప్రజా కవి గద్దర్ సంస్మరణ సభ నిర్వహణకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆశాదీప్ రెడ్డి రూ.30 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ నెల 26న కల్వకుర్తి పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్ హాల్ లో గద్దర్ సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆశాదీప్ రెడ్డిని తాండ్ర గ్రామంలోని తన స్వగృహంలో కలిసి సంస్మరణ సభకు ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే గద్దర్ పేరు వినిపిస్తదని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గద్దర్ తో సత్సంబంధాలు ఉన్నాయని ఆయన అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని గద్దర్ కోరిక అనీ ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోపాల్, సైదుల్ ,అబ్దుల్, శేఖర్, మాలిక్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8న ఉచిత కంటి వైద్య శిబిరం

**కల్వకుర్తి, విశాల భారతి:**లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్, రామ్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కల్వకుర్తిలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఈనెల 8 న ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు లయన్ పిఆర్ఓ ఎంఏ. పాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి చూపు మందగించిన వారు కల్వకుర్తి మండల పరిసర గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాషా కోరారు. శిబిరానికి వచ్చేవారు తమ ఏదైనా ఒక గుర్తింపు కార్డును వెంబడి తీసుకొని రావాలని సూచించారు.

# ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి**



**కల్వకుర్తి, విశాల భారతి:**రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో రెండు స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోనికి రావడానికి ప్రతీ కార్యకర్త 10 సంవత్సరాలుగా పోరాటాలు చేసినట్లుగానే, మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి కూడా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు గాను బూత్ కమిటీ సభ్యులు సిద్ధంగా ఉండాలి ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరైనా పార్టీ కోసం పనిచేయాల్సిందేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తారని ప్రజలు ఎలాంటి అపోహలకు తావు ఇవ్వద్దని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి మతి భ్రమించినట్లుగా మాట్లాడుతున్నారు అని అన్నారు.

# బంగారం దొంగిలించిన వ్యక్తి అరెస్ట్




**బాల్కొండ, విశాల భారతి:** గ్యాస్ స్టవ్, బీరువాలు బాగు చేస్తానని వచ్చి బంగారంని దొంగిలించిన వ్యక్తిని పట్టుకున్నట్లు భీమ్గల్ సీఐ నాగపురిశ్రీనివాస్ తెలిపారు. సీఐ నాగపురి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం భీమ్గల్ మండలం సుదర్శన్ నగర్ తాండా గ్రామానికి ఆదివారం మధ్యాహ్నం నిందితుడు షేక్ సద్దాం తండ్రి షేక్ హుస్సేన్ (30), బాపూజీ నగర్ కాలనీ, భీమ్గల్ వాసి, గ్యాస్ స్టౌలు, బీరువాలు బాగు చేస్తానని వెళ్లాడు. అదే గ్రామానికి చెందిన బోదాసు ఎల్లవ్వది బీరువా బాగు లేకపోవడంతో బాగు చేయమని అతనికి చెప్పి వెళ్లింది. నిందితుడు షేక్ సద్దాం ఆమెకు తెలియకుండా బీరువాలో నుండి నాలుగు తులాల బంగారంని దొంగిలించుకొని పారిపోయాడు. ఎల్లవ్వ కొడుకు పోషన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీ.ఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయగా బోదాసు ఎల్లవ్వ చెప్పిన విధంగా నిందితుడు షేక్ సద్దాం ఆదివారం రాత్రి భీమ్గల్ పట్టణంలో కనిపించినాడు. అతనిని పట్టుకొని విచారించగా దొంగతనం చేసినట్లు నేరం ఒప్పుకొని, దొంగలించిన బంగారం పోలీసులకు అప్పగించాడు. నిందితుడిని రిమాండ్ కి పంపినట్లు సీ.ఐ నాగపురి శ్రీనివాస్ తెలిపారు.

# మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధురాలు అదృశ్యం



**మేడిపల్లి,విశాలభారతి:** వృద్ధురాలు అదృష్టమైన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాధా కృష్ణ కాలనీ పీర్జాదిగూడ లో నివాసం ఉండే ముత్యాల బజారి (35). తల్లి ముత్యాల తిరుమలమ్మ(68), భర్త ఎర్రన్న, ఇంట్లోనే ఖాళీగా ఉంటుంది. గత నెల 29 నాడు సాయంత్రం 04:00 గంటల సమయంలో ఇంట్లో నుంచి వెళ్లిపోయి ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదు. చుట్టుపక్కల ఎంత వెతికినా వాళ్ళ అమ్మ ఆచూకీ తెలియ లేదు. గతంలో కూడా ఈ విధంగా ఇంట్లో నుండి బయటకు వెళ్లిపోగా మళ్లీ దొరికిందని, ఫిర్యాదు చేశారు. తప్పిపోయిన వ్యక్తి ఎత్తు: 5.0.. బట్టలు. ఆకుపచ్చ చీర చామన ఛాయా. ఆచూకీ ఎవరికైనా తెలిసన 8712579157 8871266702 నంబర్లకు తెలియజేయగలరని మేడిపల్లి సిఐ గోవిందా రెడ్డి తెలిపారు.



# విద్య బలోపేతానికి కృషి

- ప్రభుత్వ విప్ డాక్టర్ జతోతు రామచంద్రు నాయక్
- సైన్స్ లాబ్ భవన నిర్మాణకి శంకుస్థాపన

**మరిపెడ, విశాలభారతి:** మున్సిపల్ కేంద్రంలోని మోడల్ స్కూల్లో సైన్స్ లాబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జటోతు రామచంద్రు నాయక్. ముఖ్యఅతిథిగా మాజీ కేంద్రమంత్రి వర్యులు పోరిక బలరాం నాయక్ హాజరయ్యారు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత అన్ని రంగాలను అభివృద్ధి పనులను పూర్తి చెయ్యలేదని, అందులో విద్య, వైద్య రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే విద్య వైద్య రంగాన్ని అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలియజేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిన విద్య, వైద్య రంగాన్ని బలోపేతం చేయడానికి అన్ని రకాల వనరులను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, విద్యావంతులు విద్య రంగాన్ని అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించాలని కోరారు. అనంతరం పూల బజార్ రామ విలాస్ బజారులోని సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. పూల బజారులోని 465 సర్వే ప్రభుత్వ భూమిలో నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లకు ఒక కమిటీ వేసి అందరికీ ఇండ్ల నెంబర్లు వచ్చే విధంగా చూస్తానని తెలియజేశారు. పూల బజార్ లోని రహదారులను, నీటి సమస్యలను త్వరగా పరిష్కరించాలని మరిపెడ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. రామ విలాస్ బజారులో రోడ్డు విస్తరణ పనులను సమీక్షించి త్వరగా డ్రైనేజీ వ్యవస్థను నిర్మించి, రోడ్లను వేయాలని అధికారులకు సూచన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ తాజుద్దీన్, మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి,మైనార్టీ జిల్లా నాయకులు మహమ్మద్ అప్సర్, జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, బిసి జిల్లా అధ్యక్షులు గుండా గాని వేణు, మరిపెడ మండల నాయకులు కాలం రవీందర్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.



# అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

- విధులు, బాధ్యతలపై సమావేశం నిర్వహణ
- అదనపు కలెక్టర్ సి.హెచ్ ప్రియాంక

**సూర్యాపేట, విశాలభారతి:** గ్రామాల అభివృద్దే లక్ష్యంగా జి.పి.లలోనియమించిన ప్రత్యేక అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని జి.పి లలో నియమించిన ప్రత్యేక అధికారుల విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సభల తీర్మానం ద్వారా పనులు చేపట్టాలని, ప్రాధాన్యత క్రమంలో అత్యవసర పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పి.ఆర్. చట్టం 2018 సెక్షన్ 136(3) ద్వారా సర్పంచ్ కి సంక్రయించ బడిన విధులు, బాధ్యతలు ప్రత్యేక అధికారులు నిర్వహించవలసి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిదంగా జి.పిల స్థిర, చర ఆస్తులకు నష్టం వాటిల్లకుండా పరిరక్షించాలని తెలిపారు. గ్రామాల్లో పారిశ్యుద్యం, హరిత హారం, ఇంటి పన్ను వసూలు, లైటింగ్, ఉపాధి పనులు, జాబ్ కార్డుల జారీ , పచ్చదనం మెరుగుదల అలాగే రికార్డుల నిర్వహణ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సమావేశంలో డిపిఓ యాదయ్య, పి.డి. కిరణ్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారులు సాంబి రెడ్డి, శ్రీరాములు, తహాశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీ ఓ లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రసాబసగా బొల్లారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**సమావేశాన్ని బహిష్కరించిన బీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్లు**

**పటాన్ చెరు,విశాలభారతి:** బొల్లారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం సభ్యుల ఆందోళనతో రసబసగా మారింది. సోమవారం మున్సిపల్ తాత్కాలిక కార్యాలయంలో చైర్పర్సన్ రోజా బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బొల్లారం మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభ ప్రారంభం కాగానే కౌన్సిలర్ చంద్రారెడ్డి వర్గీయులు తమ వార్డులలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ చైర్పర్సన్, కమిషనర్ల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఇష్టా రాజ్యాంగ వారి వార్డులకే నిధులు కేటాయింపులు చేసుకుంటున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశాన్ని బహిష్కరించి సభ బయట నుంచి చైర్పర్సన్ కమిషనర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా తమ వార్డులపై తీవ్రంగా వివక్ష చూపుతున్న అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని చంద్రారెడ్డి తెలిపారు. అనంతరం జరిగిన కౌన్సిల్ సమావేశంలో.. చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి మాట్లాడుతూ.. సభలో సభ్యులు సంయమనం పాటించాలని అన్ని వార్డుల సమగ్ర అభివృద్ధికి నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కౌన్సిల్ సభ్యులు 6.40 లక్షల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. అంతకుముందు వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి సభను వాకౌట్ చేసి వెళ్లిపోయారు. ఆ తర్వాత చంద్ర రెడ్డి వర్గానికి చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్లతో పాటు కాంగ్రెస్ కౌన్సిలర్లు అభివృద్ధినిధుల కేటాయింపుల వివక్ష పట్ల అసహనం వ్యక్తం చేస్తూ సభను బాయ్ కాట్ చేసి వెళ్లి పోయారు. సమావేశాన్ని బహిష్కరించిన వారిలో చంద్రారెడ్డి, గోపాలమ్మ, నిహారిక, చంద్రయ్య, జయమ్మ, సంతోషి, సంధ్య తదితర కౌన్సిలర్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, ఆర్వో శ్రీధర్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 5జీ టెక్నాలజీపై గీతంలో అధ్యాపక వికాస కార్యక్రమం

**పటాన్చెరు,విశాలభారతి:** గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో '5జీ టెక్నాలజీ, ఆపైన పురోగతి' అనే అంశంపై ఈ నెల 89 తేదీలలో అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్డీపీ) నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ఆ విభాగాధిపతి ప్రొఫెసర్ మాధవి సోమవారం వెల్లడించారు. 5జీ టెక్నాలజీలో తాజా పరిణామాలు, అధునాతన కమ్యూనికేషన్ టెక్నాలజీ పరిశోధనకు అవకాశాలను తెలియజేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 5జీ కమ్యూనికేషన్ టెక్నాలజీ రంగంలో తమ పరిశోధనా సామర్థ్యాలను పెంచుకోవడానికి అధ్యాపకులు, పీహెచ్డీ రీసెర్చ్ స్కాలర్లు, పీజీ విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. తమ పరిశోధనా ప్రాంతాలలో 5జీ / 6జీ సాంకేతికతను వర్తింపజేయడానికి, 5జీ / 6 జీకి మించిన రోడ్ మ్యాప్ పై లోతైన అవగాహన పొందేందుకు ఇందులో పాల్గొనే వారికి అవకాశం ఉంటుందని డాక్టర్ మాధవి వివరించారు. ఈ ఉచిత ఎఫ్డీపీలో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను ఈనెల 7వ తేదీలోగా నమోదు చేసుకోవాలని, 50 మంది మాత్రమే అవకాశం ఉంటుందని, ముందు వచ్చిన వారి తొలి ప్రాధాన్యం పద్ధతిలో అవకాశం కల్పిస్తామన్నారు. అవసరమైన వారికి నామమాత్రపు ధరకే గీతం హాస్టళ్లలో వసతి కల్పిస్తామని, అయితే ఆ విషయాన్ని నిర్వాహకులకు ముందుగా తెలియజేయాలని ఆమె స్పష్టీకరించారు. మరింత సమాచారం కోసం ఎఫ్డీపీ సమన్వయకర్త ఎం.రఘుపతి (94415 44079)ని సంప్రదించాలని, లేదా rmangala@gitam.eduకు ఈమెయిల్ చేయాలని సూచించారు.





# ఇష్టపడి చదవండి..లక్ష్యాన్ని సాధించండి..

- విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష సామాగ్రి పంపిణీ
- ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ క్లాసెస్

**పటాన్ చెరు(జిన్నారం),విశాలభారతి:** ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పదవతరగతి విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం జిన్నారం మండలం గడ్డ పోతారం గ్రామ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి సౌజన్యంతో జిన్నారం, గుమ్మడిదల మండలాలతోపాటు బొల్లారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మానసిక వ్యక్తిత్వ నిపుణులచే డాక్టర్ సతీష్ చే మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సొంత నిధులచే కొనుగోలు చేసిన స్టడీ మెటీరియల్, పరీక్షా ప్యాడ్, పెన్నులను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలను ఆధునిక వసతులతో ఆధునికరించడంతో పాటు మన ఊరు మనబడి ద్వారా మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని పదవ తరగతి విద్యార్థులందరికీ సొంత ఖర్చుతో అత్యంత విలువైన సమాచారంతో కూడిన స్టడీ మెటీరియల్, పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులందరూ మొబైల్స్ ను దూరంగా ఉంచాలని, తల్లితండ్రులు సైతం ఎటువంటి పనులు చెప్పకుండా, పూర్తి సహకారం అందించాలని కోరారు. పదవ తరగతి ఫలితాల పైనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్న విషయాన్ని గమనించాలని కోరారు. అనంతరం వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ పూర్ణ కృష్ణ, సోను, ప్రసన్న కుమార్, ఎంఈఓ రాథోడ్ మాట్లాడుతూ ఒత్తిడికి గురికాకుండా ఇష్టపడి చదవాలని సూచించడంతోపాటు ఒత్తిడిని అధిగమించే మెలకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల జెడ్పిటిసి కుమార్ గౌడ్, ఎంఈఓ జెమినీ కుమారి, సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలోని జనగామసూర్యాపేట రహదారి చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్బంగా కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాలలో 6 గ్యారెంటీలను ఇచ్చి 100రోజులకు ఇంకా సమయం ఉన్నప్పటికీ రెండు పథకాలకు శ్రీకారం చుట్టి ప్రజల్లోకి తీసుకెల్లారని,ఈరోజు 500 లకే గ్యాస్,200 యూనిట్ల కరెంటు ఫ్రీ పథకాలను క్యాబినెట్ తీర్మానం చేసినందని,అలాగే వెహికల్ టిఎస్ ను టిజిగా మార్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్ నాయక్,సీనియర్ నాయకులు మాసంపెల్లి మహేందర్,రెడ్డి రాజుల రమేష్, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్,పారుపల్లి శ్రీను,గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి,కొండ మల్లారెడ్డి,ధరావత్ రవీందర్, భూక్య యాదన్న తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**ఏడి అనిల్ కుమార్,ఏఈ సుధాకర్**

దేవరుప్పుల, విశాలభారతి: ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్ సరఫరా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ దేవరుప్పుల ఏడి అనిల్ కుమార్, ఏఈ సుధాకర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులను గుర్తించి వారికి నెలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడానికి అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని,గత ప్రభుత్వం మాదిరిగానే ఇప్పుడు కూడా ఆయా కుటుంబాలకు ఉచిత విద్యుత్ యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు ఖర్చు చేసే వారికి ఉచిత విద్యుత్తు ఇవ్వనున్నట్లు ప్రకటించిందని,ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది.. అయితే ఈ పథకం అమల్లోకి వచ్చే వరకు ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 101 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయాలని నిర్ణయించిందని,ఇంట్లో బిగించిన మీటర్ ఎవరి పేరుపై ఉందో వారి పేరు పైనే కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని, పేరు తప్పు ఉండడంతో చాలా మంది వెనుకంజ వేస్తున్నారని, వారికి అవగాహన కల్పిస్తున్నామని,ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు కుల ధ్రువీకరణ పత్రాలు అందజేసి ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్ సరాఫరాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# నందిగామలో మల్లికార్జున స్వామి జాతర, బీరప్ప స్వామి కళ్యాణం

**నీలం మధు ముదిరాజ్ ప్రత్యేక పూజలు.**

**పటాన్ చెరు,విశాలభారతి:** పటాన్చెరు మండలం నందిగామ గ్రామంలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం, బీరప్ప స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అందరినీ చల్లగా చూడాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె శ్రీశైలం, రాములు, ఆంజనేయులు,రాజేందర్,నర్సింలు, ఆంజనేయులు, ఈశ్వర్, జాతర నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎమ్ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**పెద్ది కృష్ణమూర్తి గౌడ్**



**దేవరుప్పుల విశాలభారతి:** ఎన్నికల వాగ్దానాలలో 6 గ్యారెంటీలను ఇచ్చి 100రోజులకు ఇంకా సమయం ఉన్నప్పటికీ రెండు పథకాలకు శ్రీకారం చుట్టి ప్రజల్లోకి తీసుకెళ్లి,మరొక రెండు పథకాలను క్యాబినెట్ తీర్మానం చేసినందుకు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా,జనగామ నియోజకవర్గానికి రేబర్తి గ్రామానికి చెందిన దళిత బిడ్డ అందె శ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గేయాన్ని అధికార గీతంగా ప్రకటించినందుకు, టీఎస్ పేరును టీజీగా మార్చి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.



# బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

- బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలి
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి



**నార్కట్పల్లి,విశాలభారతి:** నార్కట్ పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని త్వరలో జరగనున్న శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరిశీలించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు సంబంధించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణ కుంబంతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 14 నుండి 21 వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవముల ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహోత్సవములకు తెలంగాణ రాష్ట్రం నుండి నలుమూలల నుండి భక్తులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.గుట్ట పైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాటు చేయాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బ్రహోత్సవాలనీ విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎన్. రవి, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, ఎమ్మార్వో పద్మ,ఎంపీడీవో యాదగిరి గౌడ్, ఆలయ ఈవో నవీన్,సిఐ మహేష్, ఎస్సై అంతిరెడ్డి, నాయకులు నేతగాని కృష్ణ, రేగట్టె రాజశేఖర్ రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు రామలింగేశ్వర శర్మ దేవాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులని వేగవంతం చేయాలి

**మున్సిపల్ చైర్మన్**

**చిట్యాల,విశాలభారతి:** మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డు లో పర్యటించి, జరుగుతున్న డ్రైనేజీ పనులను చైర్మన్ వెంకటరెడ్డి పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని పనులలో నాణ్యత పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్ కి సూచించారు. చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ జెడ్పిటిసి శెపూరి యాదయ్య, జిట్ట చంద్రకాంత్, రేముడాల మధు, బొబ్బలి రామ్ రెడ్డి, దేశపాక రాజేష్, ముప్పా ముత్తిరెడ్డి, పోకల యేసు, చోల్లేటి శ్రీకాంత్, గంట్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com



మంగళవారం,
06.02.2024
హైదరాబాద్

vishalabharathi Telugu Daily

# ఈగల్ ఔట్‌పుట్ చాలా అద్భుతంగా వచ్చింది


మాస్ మహారాజా రవితేజ




మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ స్టయిలీష్ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫిబ్రవరి 9న ఈగల్ ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈగల్ ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ ఫుల్ గా జరిగింది. ప్రీరిలీజ్ రిలీజ్ ఈవెంట్ లో మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ.. ఈ చిత్రంలోని దాదాపు నటీనటీనటులతో పని చేయడం ఇదే తొలిసారి. నవదీప్‌కు బలమైన క్యారెక్టర్ దక్కాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. ఈ సినిమాతో తనకి మంచి పేరు వస్తుందని నమ్ముతున్నాను. ఎవరూ ఊహించలేని విధంగా డైలాగ్స్ చెప్పాడు. ఇద్దరం కలిసి ఓ కామెడీ సినిమాలో చేయాలని వుంది. తనలో చాలా మంచి హ్యూమర్ వుంది. శ్రీనివాస్ రెడ్డి, వినయ్ రాయ్, శ్రీనివాస్ అవసరాల, అజయ్ ఘోష్.. అందరూ అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేక్షకుల రియాక్షన్ కోసం ఎదురుచూస్తున్నాను. దేవ్ జాండ్.. రాక్ స్టార్. అద్భుతమైన మ్యూజిక్ చేశాడు. తను భవిష్యత్ లో మరిన్ని చిత్రాలు చేయాలని కోరుకుంటున్నాను. మాస్టర్ ధ్రువన్ పాత్రతో చిన్నపిల్లలు కనెక్ట్ అవుతారు. విశ్వ ప్రసాద్ గారు, వివేక్ గారు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నాకు హోమ్ ప్రొడక్షన్ లాంటింది. ఈ ప్రొడక్షన్ లో ఎన్ని సినిమాలు చేయడానికైనా సిద్ధమే. అంత కంఫర్ట్ వుంటుంది. విశ్వ ప్రసాద్ గారు చాలా క్లియర్ గా వుంటారు. వున్నది వున్నట్లుగా మాట్లాడతారు. క్లియర్ గా వుంటారు కాబట్టి నాకు నచ్చుతారు. ఎందుకంటే నేను క్లియర్ గా వుంటాను. విశ్వ ప్రసాద్ గారికి ఆల్ ది వెరీ బెస్ట్. మణి చాలా అద్భుతమైన డైలాగ్స్ రాశాడు. అనుపమ పాత్రే ఈ సినిమా కథను నడిపిస్తుంది. కావ్య లవ్లీ క్యారెక్టర్ చేసింది. డైరెక్టర్ కార్తీక్ కి విపరీతమైన క్లారిటీ వుంది. ఎక్స్ ట్రార్డినరీ గా తీశాడు. ఈ సినిమా పెద్ద విజయం సాధించి తనకి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను. నాకు నేను విపరీతంగా నచ్చిన గెటప్ లో కనిపిస్తాను. ఈ గెటప్ రావడానికి దాదాపు మూడు నెలలు పట్టింది. ఫస్ట్ టైం ఇలాంటి మేకోవర్. అందరిలానే నేను ప్రేక్షకుల స్పందన కోసం ఎదురుచూస్తున్నాను. ఫిబ్రవరి 9న థియేటర్స్ లో కలుద్దాం. జై సినిమా' అన్నారు. డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని మాట్లాడుతూ.. ఈగల్ ఎండ్ టైటిల్ కార్డ్స్ చూస్తున్నప్పుడు దాదాపు 300పైగా టీం మెంబర్స్ పేర్లు కనిపించాయి. ఇంతమంది పని చేయడం గర్వంగా అనిపించింది. ఇంతమంది వర్క్ చేయడానికి కారణం మాత్రం రవితేజ గారు నాకు ఇచ్చిన అవకాశం. రవితేజ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. రైటింగ్ మణి, ఆర్ట్ డైరెక్టర్ నాగేందర్, మ్యూజిక్ దేవ్ జాండ్, డైరెక్షన్, ఎడిటింగ్ టీం అందరూ అద్భుతమైన పని తీరు కనపరిచారు. ఇందులో నటీనటులు కాంబినేషన్ కూడా చాలా కొత్తగా ప్రయత్నించాం. ఖచ్చితంగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుంది. ఈగల్ గొప్ప థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే చిత్రం. తప్పకుండా అందరూ థియేటర్స్ లో చూడాలి'' అని కోరారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. రవితేజ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. కొత్త దర్శకులు, నటులకు అవకాశం ఇచ్చినట్లే.. మా ప్రొడక్షన్ కు వరుసగా మూడు సినిమాలు ఇచ్చి చాలా ప్రోత్సహిస్తున్నారు. రవితేజ గారితో ఇలానే చాలా సినిమాలు చేయాలని కోరుకుంటున్నాం. కార్తీక్ తో మరో సినిమా చేస్తున్నాం. దాదాపు యాక్టర్స్ అందరితో మల్టిపుల్ మూవీస్ చేస్తున్నాం. ఇలానే చాలా మూవీస్ చేయాలని కోరుకుంటున్నాం. ఈగల్ వెరీ స్టయిలీష్ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్. మంచి సందేశంతో పాటు అద్భుతమైన క్లైమాక్స్ వుంటుంది. అందరూ ఎంజాయ్ చేస్తారని కోరుతున్నాం. ఫిబ్రవరి 9న అందరూ థియేటర్స్ లో చూడాలి.' అని కోరారు. దర్శకుడు వంశీ కృష్ణ మాట్లాడుతూ.. రవితేజ గారు కథని బలంగా నమ్ముతారు. ఆయన నమ్మే ప్రతిభ ఎప్పుడూ గురి తప్పదు. కొత్త ప్రతిభని ప్రోత్సహిస్తున్న రవితేజ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కూడా ఎప్పుడూ కొత్త ప్రతిభని ప్రోత్సహిస్తుంది. కార్తీక్ అద్భుతంగా తీశారు. డేవిడ్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. మాస్ మహారాజా ఫ్యాన్స్ కి ఫిబ్రవరి 9న పండగ రాబోతుంది'' అన్నారు. దర్శకుడు అనుదీప్ మాట్లాడుతూ.. దర్శకుడు కార్తీక్ గారికి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి అందరికీ ఆల్ ది బెస్ట్. అందరికీ ఎనర్జీ పంచె హీరో రవితేజ గారు ఈ సినిమాతో ఇంకా ఎనర్జిటిక్ గా రావాలని, ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య మాట్లాడుతూ.. రవితేజ గారికి నేను పెద్ద ఫ్యాన్ ని. రవితేజ గారు ఈగల్ లో అద్భుతంగా కనిపిస్తున్నారు. లుక్ అదరగొట్టారు. విక్రమార్కుడిలోని గూస్బంప్స్ మూమెంట్స్ ఈగల్ లో కూడా వుంటాని భావిస్తున్నాను. విజువల్స్ అద్భుతంగా ఉనాయి. కార్తీక్ కి, టీం అందరికీ ఆల్ ది బెస్ట్. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుతున్నాను'' అన్నారు. చిత్ర యూనిట్ సభ్యులంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. నటుడు శ్రీనివాస్ అవసరాల మాట్లాడుతూ.. రవితేజ గారిని నేను పెద్ద ఫ్యాన్ ని. ఆయన చుట్టూ మంచి పాజిటివ్ ఓర వుంటుంది. అందరితో హాయిగా కలిసిపోతూ అందరిని హ్యాపీగా ఉంచే మనిషి ఆయన. విశ్వప్రసాద్ గారు, వివేక్ గారు, కార్తీక్ కి థాంక్స్. టీం అందరికీ థాంక్స్. ఫిబ్రవరి 9న అందరికీ మంచి ఎంటర్ టైన్మెంట్ అందుతుందనే నమ్మకం వుంది'' అన్నారు.

# రకుల్ థాయ్ లాండ్ బాష్‌లో ఆ ఇద్దరి హంగామా!

ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ వివాహం అనే ఉత్సాహంలో మునిగి తేలుతోంది. మనసిచ్చిన చెలికాడుతో జీవితాన్ని పంచుకునే క్షణాల కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తోంది. జాకీ భగ్నానీతో ఫిబ్రవరి 21ని గోవాలో నిరాడంబరంగా వివాహం జరుగుతుంది. ఈ వేడుక కేవలం కుటుంబ సభ్యులు.. సన్నిహి తులు.అతికొద్ది మంది స్నేహితుల సమక్షంలో జరుగుతుంది. పెళ్లి సమయం దగ్గర పడటంతో ఆ రెండు కుటుంబాలు ఆ పనుల్లోనే బిజీగా ఉన్నాయి. పెళ్లికి అవసరమైన షాపింగ్ ప్రోసస్ లో భాగంగా వదువ రూలిద్దరు బిజీబిజీగా ఉన్నారు. మరోవైపు ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ ని ఆస్వాదిస్తున్నారు. రకుల్ ప్రీత్ జాకీ థాయ్‌లాండ్‌లో తమ సన్నిహితుల కోసం గ్రాండ్ బాష్ నిర్వహించారు. థాయ్‌లాండ్‌లో జరిగిన బాష్‌కి సంబంధించిన ఫోటోలు ఇప్పడు వైరల్‌గా మారాయి. ఈ వేడుక ఇద్దరు సమక్షంలో జరగడంతో కేవలం వాళ్లిద్దరకి క్లోజ్ గా ఉన్న సేహితులు మాత్రమే హాజరవుతారని అంతా గెస్ చేసారు. కానీ ఈ వేడుకకు టాలీవుడ్ నుంచి కూడా సెలబ్రిటీలు వెళ్లినట్లు తెలుస్తోంది. మంచు లక్ష్మి.. ప్రగ్యా జైస్వాల్ కూడా ఈ లిస్ట్ లో ఉన్నట్లు తెలుస్తోంది. రకుల్ వీరిద్దర్నీ ప్రత్యేకంగా ఆహ్వానిచడంతో థాయ్ లాండ్ వరకూ వెళ్లినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రకుల్-మంచు లక్ష్మి మధ్య ఇంత గొప్ప స్నేహం ఉందా? అన్నది ఇప్పడే తెలుస్తుంది. కెరీర్ ఆరంభంలోనే రకుల్ ప్రీత్ సింగ్ మంచు మనోజ్ హీరోగా నటించిన ఓ చిత్రంలో నటించింది. ఆ సమయంలోనే లక్ష్మితో పరిచయం.. స్నేహం మొదలైనట్లు తెలుస్తోంది. అప్పటి నుంచి ఇద్దరి మధ్య బాండింగ్ కొనసాగుతుంది. రకుల్ టాలీవుడ్ కి దూరమై బాలీవుడ్ కి వెళ్లిపోయినా లక్ష్మితో మాత్రం అదే ఫ్రెండ్ షిప్ ని కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో మంచు లక్ష్మి హడావుడి పెళ్లిలో ఇంకా గ్రాండ్ గా ఉంటుందని చెప్పొచ్చు.





# విజయ్ దేవరకొండ ఇన్ స్టాలో 21 మిలియన్ ఫాలోవర్స్

హీరో విజయ్ దేవరకొండ ఇన్ స్టాగ్రామ్ లో మరో ల్యాండ్ మార్క్ కు చేరుకున్నారు. ఈ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో ఆయన 21 మిలియన్ ఫాలోవర్స్ కు రీచ్ అయ్యారు. అల్లు అర్జున్ తర్వాత అత్యధిక ఫాలోవర్స్ కలిగిన స్టార్ హీరోగా విజయ్ దేవరకొండ నిలిచారు. విజయ్ ఇన్ స్టాగ్రామ్ ను ఇంతమంది ఫాలోవర్స్ అనుసరించడం స్టార్ గా ఆయన క్రేజ్ ను చూపిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే విజయ్ దేవరకొండ తన కెరీర్ గురించి కొత్త సినిమాల అప్డేట్స్ గురించి ఎప్పటికప్పుడు ఫ్యాన్స్ కు, ప్రేక్షకులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తుంటారు. అలా విజయ్ సోషల్ మీడియాలో ఒక క్రేజ్ తెచ్చుకున్నారు. తన గురించి వచ్చే రూమర్స్ కు ఈ వేదికల మీద నుంచే క్లారిటీ ఇస్తుంటారు. అలాగే సోషల్ ఇష్యూస్ మీద తన స్పందన తెలియజేస్తారు. ఇవన్నీ జెన్యూన్ గా ఉండటంతో విజయ్ దేవరకొండను తెలుగు నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ఫాలో అవుతుంటారు. విజయ్ దేవరకొండ ప్రస్తుతం "ఫ్యామిలీ స్టార్" సినిమాలో నటిస్తున్నారు. పరశురామ్ దర్శకత్వంలో దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ సినిమా ఏప్రిల్ 5న థియేటర్స్ లోకి గ్రాండ్ గా రాబోతోంది.

# గ్లామరస్ స్టిల్స్ లో ప్రగ్యా జైస్వాల్



నేటితరంలో సోషల్ మీడియాల్లో స్పీడ్ చూపించే భామల్లో ప్రగ్యా జైశ్వాల్ ఒకరు. ఈ బ్యూటీ ఇంతకుముందు ప్రఖ్యాత కెల్విన్ క్లెయిన్ ఇన్నర్ దుస్తులకు ప్రచారకర్త. ఇటీవల వరుసగా ఇన్ స్టా వేదికగా వాణిజ్య ప్రకటనలు షేర్ చేస్తూ భారీగానే ఆర్జిస్తోంది. అయితే ప్రగ్య సినీకెరీర్ మాత్రం అంతంత మాత్రంగానే కొనసాగుతోంది. ఎన్బీకే, సల్మాన్ లాంటి పెద్ద స్టార్ల సరసన అవకాశాలొచ్చినా అవేవీ తనకు కలిసి రాలేదు. తాజాగా ఈ బ్యూటీ బీచ్ వెకేషన్ నుంచి షేర్ చేసిన స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలాన్ని షేక్ చేస్తోంది. ఆసక్తికరంగా ఈసారి ట్రిప్ లో తన గ్రేట్ ఫ్రెండ్ రకుల్ ప్రీత్, ఆమె ప్రియుడు జాకీ భగ్నాని కనిపించారు. వీళ్లతో పాటు టాలీవుడ్ ఆల్ రౌండర్ మంచు లక్ష్మి, తన కుమార్తె సహా అందాల కథానాయిక సీరత్ కపూర్ కూడా ఉన్నారు. వీరంతా పడవలో షికార్ చేస్తున్నారు. సముద్రపు అందాలను ఆస్వాధిస్తూనే టీమ్ చిల్లింగ్ గా ఫోటోలకు ఫోజులిచ్చింది. హాలిడే ట్రిప్ కి సంబంధించిన ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి.

# 'రజాకార్' నుంచి లిరికల్ సాంగ్



బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే నటీనటులుగా సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణ రెడ్డి నిర్మిస్తోన్న చిత్రం 'రజాకార్'. త్వరలోనే విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమా నుంచి 'ప్రాణం గడ్డిపోస అనుకో...' అనే లిరికల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. భీమ్స్ సిసిరోలియో సంగీత సారథ్యం వహిస్తోన్న సినిమాలోని 'ప్రాణం గడ్డిపోస అనుకో...' పాటను స్టార్ సింగర్ శంకర్ మహాదేవన్ పాడారు. నేషనల్ అవార్డ్ గ్రహీత సుద్దాల అశోక్ తేజ సాంగ్‌ను రాశారు. ఈ సందర్భంగా... చిత్ర దర్శకుడు యాటా సత్యనారాయణ మాట్లాడుతూ ''మా సినిమాలోని ఎమోషన్‌ని అర్థం చేసుకుని పాటను సుద్దాలగారు అద్భుతంగా రాశారు. భీమ్స్ సిసిరోలియో సంగీతంతో పాటకు ప్రాణం పోశారు. శంకర్ మహదేవన్‌గారు పాడిన పాట వింటుంటే గూజ్ బమ్స్ వస్తున్నాయి. ఇది మన పూర్వీకులను గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పిస్తూ చేసిన సినిమాయే రజాకార్. త్వరలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు వస్తాం'' అన్నారు. నిర్మాత గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ''రజాకార్లను ఉద్దేశించి మాత్రమే ఈ సినిమాను తీశాం. మా సినిమాలో మెయిన్ థీమ్‌ని వివరించే 'ప్రాణం గడ్డిపోస అనుకో...' అనే లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశాం. పాటను అద్భుతంగా రాసిన సుద్దాల అశోక్ తేజగారికి, పాట పాడిన శంకర్ మహదేవన్‌గారికి, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియోగారికి థాంక్స్. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాం'' అని అన్నారు.

# జ్యోతిక అమ్మ ఒడి ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన



జ్యోతిక ప్రధాన పాత్రలో ఎస్ వై గౌతమ్ రాజ్ దర్శకత్వంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్ పై ఎస్ ఆర్ ప్రకాష్ ఎస్ ఆర్ ప్రభు నిర్మించిన తమిళ చిత్రం రాక్షసి. ఐదేళ్ల క్రితం తమిళనాట విడుదలైన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ చిత్రాన్ని తెలుగులో అమ్మ ఒడి టైటిల్ తో విడుదల చేస్తున్నారు. వడ్డి రామానుజం, వల్లెం శేషారెడ్డి ఈ సినిమాను ఏపీ తెలంగాణలో గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం తెలుగు ట్రైలర్ ను విడుదల చేశారు. ఇందులో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చే టీచర్ గా జ్యోతిగా కనిపిస్తున్నారు. పాడైపోయిన స్కూళ్లను.. పునరుద్ధించాలనుకునే పాత్రలో జ్యోతిక నటించిన తీరు అందర్నీ ఆకట్టుకుంటుంది. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే వారికి ఆమె ఒక రాక్షసి అంటూ జ్యోతిక పాత్రను పరిచయం చేయడం సినిమాపై ఆసక్తిని పెంచుతుంది. నాగినీడు హరీష్ పేరడీ, పూర్ణిమ భాగ్యరాజ్ ముఖ్యపాత్రలు పోషించారు. ఈ సందర్భంగా వడ్డి రామానుజమ్, వల్లెం శేషారెడ్డి మాట్లాడుతూ.."తెలుగు ట్రైలర్ కు మంచి స్పందన వస్తుంది. తమిళంలో విజయం సాధించిన ఈ చిత్రం తెలుగులోనూ సక్సెస్ సాధిస్తుందని నమ్మకం ఉంది. విద్యా వ్యవస్థలోని లోటుపాట్లను చూపించేలా ఈ చిత్రాన్ని దర్శకుడు గౌతమ్ రాజ్ అద్భుతంగా రూపొందించారు. డబ్బింగ్ మరియు సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసి త్వరలోనే సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటిస్తాం" అని చెప్పారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.